# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

ఆదివారం 07, మే 2023 | 16 పేజీలు






# పొంగులేటి.. పోరుబాట

## శ్రీనన్న నాయకత్వంలో కదం తొక్కిన కర్షకులు



రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోరుబాట పట్టారు. రైతు భరోసా యాత్రకు ఆయన పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా రైతాంగం భారీగా తరలివచ్చింది. శ్రీ శ్రీ విగ్రహం నుండి ప్రారంభమైన భరోసా యాత్రలో ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు, దెబ్బతిన్న పంటలతో రైతులు పాల్గొన్నారు. జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు పొంగులేటి బృందం కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులకు, రైతులకు నడుమ తీవ్ర తోపులాట జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పొంగులేటితో కూడిన ప్రతినిధి బృందాన్ని కలెక్టర్ కార్యాలయంలోకి అనుమతించారు.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2లో...

- కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన
- పోలీసులకు, రైతులకు నడుమ తోపులాట
- కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత
- పది రోజుల్లో పరిహారం మాట ఏమైంది?
- పక్క రాష్ట్రంలో ప్రగల్భాలు కాదు.. ఇక్కడ ఇస్తానన్నది ఇవ్వు..
- ఎకరాకు రూ.30వేలు పరిహారం ఇవ్వాలి
- పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్

## ఆదివాసీల అస్థిత్వానికి ఆర్ఎస్ఎస్ ముప్పు



- హిందుత్వ ఎజెండాతో ఆదివాసీల్లోకి విరుద్ధ భావాలు
- జనగణన సర్వే పత్రంలో ఆదివాసీ పదం చేర్చాలి
- మేడారం పూజల్లోనూ హిందూ సంప్రదాయానికి యత్నం
- సంఘం, సిద్ధాంతం, సంఘర్షణలతో విరుద్ధ భావాలను తిప్పికొట్టాలి
- ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్

2లో...






## విహార యాత్రలో విషాదం



2లో...

- శ్రీశైలం ఘాట్ రోడ్డులో బస్సు పల్టీ
- డ్రైవర్‌తో సహా పదిమందికి తీవ్ర గాయాలు
- ఎంపీ నామా చొరవతో ప్రత్యేక బస్సు ద్వారా మండలానికి తరలింపు

చంద్రుగొండ, మే 6 – ప్రభాతవార్త: పుణ్యక్షేత్రాలకు వెళ్తున్న బస్సు గాట్ రోడ్‌లో పల్టీ కొట్టిన ఘటనలో మండలంలోని మదునదకూరు గ్రామానికి చెందిన పది మందికి తీవ్ర గాయాలైన








# పొంగులేటి పోరుబాట

(మొదటి పేజీ తరువాయి..)

రైతు భరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వద్ద పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. అమ్మకు బువ్వ పెట్టలేనోడు పిన తల్లికి బంగారు గాజులు కొనిస్తానని చెప్పినట్లు కేసీఆర్ పక్క రాష్ట్రానికి వెళ్లి ఇక్కడి రైతుల గురించి గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పంట నష్టానికి గురైన రైతాంగాన్ని ఆదుకుంటానని ఖమ్మం జిల్లా పర్యటనలో చెప్పిన ముఖ్యమంత్రి ఆ హామీని ఇంత వరకూ నెరవేర్చకపోవడం రైతుల పట్ల ఆయనకున్న కపట ప్రేమకు నిదర్శనమన్నారు. తక్షణమే ఎకరాకు రూ.10వేలు పరిహారం ఇస్తామన్న ముఖ్యమంత్రి ఇంతవరకూ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని గుర్తు చేశారు. అకాల వర్షాలకు వెన్నువిరిగిన రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎకరాకు రూ.30వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన జరుగుతున్న ఈ పోరాటంలో ఒక్క ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగానికి అండగా నిలుస్తానని అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ అప్పుల పాలు చేశారని చెప్పారు. రైతుల గోస కేసీఆర్‌కు తగులుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ ఏ రైతుకు కష్టమొచ్చిన తాను అక్కడ ఉంటానని, తన వంతు మద్దతు అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోపాటు మువ్వా విజయ్ బాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, మద్దినేని బేబి స్వర్ణకుమారి, బొర్రా రాజశేఖర్, విజయాబాయి, కోటా రాంబాబు, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, ఊకంటి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



# విహార యాత్రలో విషాదం

(మొదటి పేజీ తరువాయి..)



ఘటన శనివారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... చంద్రు గొండ మండలం మద్దుకూరు గ్రామంలో ప్రతి సంవత్సరం భక్తులు విహార యాత్రలకు వెళ్లు దైవదర్శనాలు చేసుకొని వస్తుంటారు. అదే తరహాలో ఈ సంవత్సరం కూడా రైతు వారి పనులన్నీ ముగించుకొని ముందు గానే రెండు ప్రైవేట్ బస్సులను బుక్ చేసుకొని శుక్రవారం రాత్రి మద్దుకూరు నుంచి సుమారు 80 మందికి పైగా విహార యాత్రలకు బయల్దేరారు. ఒక్కో బస్సులో 40 మంది భక్తులు ప్రయాణిస్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న బస్సులో ఒకటి శనివారం ఉదయం పది గంటల సమయంలో శ్రీశైలం ఘాట్ రోడ్ మూలమలుపు వద్ద అదుపు తప్పి పల్టీ కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న 40 మంది భక్తులతో డ్రైవర్‌తో పాటు మరో 9 మంది భక్తులకు తీవ్ర గాయపడనాదరు. మిగిలిన 30 మందికి స్వల్ప గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. బస్సు పల్టీ కొట్టిన ఘటనలో తమ వారు ఎలా ఉన్నారు అర్థం కాక మద్దుకూరు గ్రామంలోని తీవ్ర గాయాలైన వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వార్తల ద్వారా తెలుసుకున్న ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి అక్కడ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని, అలాగే అక్కడ నుంచి ప్రత్యేక బస్సు ద్వారా బాధితులను తమ గ్రామం మద్దకూరు తరలిస్తున్నట్లు కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు తెలిపారు. డ్రైవర్ సైదులు, మారుతి నాగలక్ష్మీ, పద్దం తిరుపతిరావు, పద్దం పెంటయ్య, బూరుగు శోభారాణి, సాయిని సుబ్బమ్మ, బరపటి పద్మ, నరసింహారావు, గంట ప్రమీల, నాగమ్మలు తీవ్ర గాయాలైన వారిలో ఉన్నారు.

# ఆదివాసీల అస్థిత్వానికి ఆర్ఎస్ఎస్ ముప్పు




భద్రాచలం, ప్రభాతవార్త :

అస్థిత్వ రాజకీయాలు బీఆర్ఎస్ చేతిలో ఆయుధంగా మారాయని, హింధుత్వ ఎజెండాతో ఆదివాసీల్లోకి విరుద్ధ భావాలు చొప్పించి ఆదివాసీ అస్థిత్వానికి ఆర్ఎస్ఎస్ ముప్పుగా పరిణమించిందని ఆదివాసీ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ అన్నారు. జనాభా కుల గణనలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలకు మతంతో సంబంధం లేకుండా ప్రత్యేక కాలమ్‌ను పునరుద్దరించాలని కోరారు. ఆదివాసీల్లోకి ప్రవేశించిన విరుద్ధ భావాలను సంఘం, సిద్ధాంతం, సంఘర్షణలతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భద్రాచలం సమ్మక్క -సారమ్మల ఫంక్షన్‌హాల్‌లోని అమరవీరులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యనగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం - టీఏజీఎస్ మూడో మహాసభలను ఉద్దేశించి బృందాకరత్ ప్రసంగించారు. హిందుత్వ ఎజెండాతో ఆర్ఆర్ఎస్ విరుద్ధ భావాలను ఆదివాసీల్లో చొప్పించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం అత్యంత ప్రమాదకరమని, దీనిని పోరాటాలతోనే నియంత్రించాలని సూచించారు. అస్థిత్వ రాజకీయాలు అరచేతిలో ఆయుధంగా మారాయని అన్నారు. జార్ఖండ్‌లోని గిరిజనుల మధ్య విభేదాలు, మణిపూర్‌లో గిరిజనులు, ఆదివాసీల మధ్య అనైక్యత, తెలంగాణ లంబాడీ, ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ ఆర్ఎస్ఎస్ పబ్బం గడుపుతోందని ఆరోపించారు. మేడారం సమ్మక్క, సారక్క జాతరలో ఆదివాసీ సంప్రదాయాన్ని రుపుమాపి హిందూ ఆచార వ్యవహారాలను ముందుకు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఆదివాసీ సంస్కృతికి బదులు హనుమంతుడు, రాముడు, దుర్గ, గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తూ ఆదివాసీలను హిందూ మతరాధకులుగా మార్చే ప్రయత్నం కొనసాగుతోందన్నారు. జనగణన సర్వే పత్రంలో ఆదివాసీ అనే పదం ఎక్కడా లేదని, జార్ఖండ్ ప్రభుత్వం గిరిజనులు అనే పదాన్ని చేరాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. జనగణలో ఆదివాసీ అనే పదం లేకుంటే హిందూ అనే కాలమ్‌లోనే ఆదివాసీలు నమోదు అవుతారని, తద్వారా ఆదివాసీల మధ్య వైరుధ్యం పెంచి వారి ఉనికికే అత్యంత ప్రమాదంలోకి నెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జనాభా సర్వే పట్టికలో ఆదివాసీ అనే పదం చేర్చాలని డిమాండ్ చేశారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా టీఏజీఎస్ పోరాటం హర్షనీయమని పేర్కొన్నారు. ఆదివాసీ అధికార మంచ్‌కు 15 రాష్ట్రాల్లో అనుబంధ సంఘాలు ఉన్నట్లు తెలిపారు. మంచ్ ఆధ్వర్యంలో చల్లాచెదురుగా విభజించడానికి ఆదివాసీలను సంఘటితం చేస్తున్నట్లు తెలిపారు. మంచ్‌కు అనుబంధంగా సీఏఆర్డీ (కార్డ్) అనే సంస్థను నెలకొల్పి ఆదివాసీ ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ వర్గాల గిరిజన సమస్యలపై సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర సంఘం పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశయాల కోసం అమరులైన వారి స్ఫూర్తితో ముందుకెళ్ళాలని, అందుకు తాము తోడుంటామని హామీ ఇచ్చారు.


**-విజయవంతంగా ముగిసిన సభలు**

సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబురావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ మహాసభలు శనివారం నాటితో విజయవంతంగా ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాల నుండి 260 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరయ్యారు. మహాసభల ప్రారంభానికి ముందు మిడియం బాబురావు ముందుగా టీఏజీఎస్ పతాకాన్ని ఆవిష్కరించి కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఆహ్వాన కమిటీ అధ్యక్షులు రవివర్మ కుంజాబొజ్జి, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొడసం భీమ్‌రావు, సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు. గత మహాసభ నుండి నేటి వరకు మృతిచెందిన అమరవీరులకు మహాసభ సంతాపం ప్రకటించింది. సీపీఐయా రాష్ట్ర కార్యదర్శి మధు ఈ మహాసభలకు సంఘీభావంగా మాట్లాడారు. అధ్యక్ష వర్గం మిడియం బాబురావు, కూసం సచిన్, సున్నం గంగా, నాయకులు కారం పుల్లయ్య, పీ.సోమయ్య, వజ్జా సురేష్, నగేష్, తదితరులు మొత్తం 16 తీర్మానాలను మహాసభల్లో ప్రవేశపెట్టగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సభల్లో బందారు రవికుమార్, మచ్చా వెంకటేశ్వర్లు, సరియం కోటేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, ఏ.జె.రమేష్, దుగ్గి కృష్ణ, దుబ్బకట్ల లక్ష్మయ్య, ఊకే వీరస్వామి, మడివి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ సంకల్పం

## బస్తి దావఖాన ప్రారంభోత్సవ సభలో మంత్రి పువ్వాడ

ఖమ్మం, మే 06, ప్రభాతవార్త:



బస్తీలోని పేదలకు ప్రతి నిత్యం మెరుగైన వైద్య సేవలందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసిందని రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లోని 34వ వ డివిజన్‌లో రూ. 27.50 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన బీస్త దావాఖానాను, యోగా కేంద్రంలను మంత్రి పువ్వాడ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పేదవారికి ఉచిత వైద్యం సదుపాయాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. కార్పొరేట్ స్థాయికి మించి వైద్య సేవలు, చికిత్సలు, శస్త్ర చికిత్సలు అందిస్తుందని తెలిపారు. పేదలు, సామాన్యుల సౌకర్యార్థం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అన్ని అధునాతన సేవలు అందిస్తుందని వివరించారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న సేవలన్నీ బస్తీ దావఖానాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం బస్తీ దావాఖానాలను ఏర్పాటు చేసిందన్నారు. దావఖానాల్లో అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సూడ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్యాధికారిణి డా. బి. మాలతి, స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు ఏపూరి పెద్ద రామనర్సయ్య మృతి



కామేపల్లి, మే 6 (ప్రభాతవార్త) :
కామేపల్లి మండలం మద్దిగూడెం గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి పెద్ద రామనర్సయ్య పార్థివదేహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పూలమాల వేసి శనివారం నివాళులర్పించారు. రామనర్సయ్య మృతి తీరని లోటుఅన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపంను వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, లింగాల ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవండ్ల రామకృష్ణ, చెరుకుమల్ల బుచ్చయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు దేవండ్ల నాగేశ్వరరావు, జాస్తిపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవండ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువ సంఘర్షణ సభను విజయవంతం చేయండి

కామేపల్లి, మే 6 (ప్రభాతవార్త):
కేంద్రంలో మోదీ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, రాష్ట్రంలో కేసీఆర్ ప్రతి ఏటా రెండు లక్షల ఉద్యోగాల పేరుమీద చేస్తున్న మోసాలను నిలదీసి అడిగేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యార్థి లోకానికి భరోసా కల్పించేందుకు ఈ నెల 8వ, తేదీన హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో జరుగు యువ సంఘర్షణలో ఏఐసిసి కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరై నిరుద్యోగ డిక్లరేషన్‌ను సభ వేదికపై ప్రకటిస్తుండటంతో విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులు పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శనివారం పిలుపునిచ్చారు. 1200మంది విద్యార్థుల బలిదానాల సాక్షిగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ మీడియట్ విద్యార్థులు చదివిన చదువుకు కొలువులు రాక పిట్టలా రాలుతున్నా, అంగడిలో సరుకుల మాదిరిగా ప్రశ్నా పత్రాలు అమ్ముకుంటున్నా చోద్యం చూస్తూ నిరుద్యోగ భృతి పేరుమీద విద్యార్థులను మోసగిస్తుందని వారు విమర్శించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కామేపల్లి, మే 6 (ప్రభాతవార్త):



కామేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని ఊట్కూర్ ఫీడర్, కిష్టాపురం ఫీడర్, కామేపల్లి టౌన్ ఫీడర్‌లకు కామేపల్లి స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ మోటార్లకు, ఇండ్లకు ఆదివారం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయనున్నట్లు కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్. శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 33కెవీ కారేపల్లి టూ కామేపల్లి లైన్, 11కెవి కామేపల్లి టౌన్ ఫీడర్, లైన్‌లో, రేపేర్, చెట్టుకొమ్మలు కొట్టు కార్యక్రమం ఉన్నందున ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కరెంటు సరఫరా ఉండదని అన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు, రైతులు, ప్రజలందరూ గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## తెలంగాణ భరోసా మహాసభను జయప్రదం చేయండి

కామేపల్లి, మే 6 (ప్రభాతవార్త):
బీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులో నిర్వహించనున్న తెలంగాణ భరోసా మహాసభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు శనివారం పిలుపునిచ్చారు. కామేపల్లి మండల పరిధిలోని గ్రామాలతోపాటు పండితాపురంలో మహాసభకు సంబంధించిన గోడపత్రికలను అంటిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజన బంధువులు ఈ మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, బహుజనులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన కటకం మల్లేశం



ఆలేరు, మే 6, ప్రభాతవార్త:
ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు కటకం మల్లేశం, మండల ఉపాధ్యక్షులు అంకం రాజు ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేస్తున్న దేశ అభివృద్ధిని మరియు ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరానని అన్నారు. ఆలేరు గడ్డపైన కాషాయం జెండా ఎగరడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర, జిల్లా నాయకులు ఆలేరు పట్టణ, రూరల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి



మోతె, మే 6, ప్రభాతవార్త:
జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రధాన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యదర్శులు చేపట్టిన నిరసన దీక్ష 9వ రోజుకు చేరుకుంది. పార్టీ తరపున సంఘీభావం, ప్రకటించి మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఉద్యోగ కాలపరిమితి పూర్తయిన తర్వాత కూడా వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేయకపోవడం బాధాకరమన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, సీనియర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. 317 జీవో వలన నష్టపోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి విధుల్లో లేకపోతే గ్రామ పంచాయితీ పాలన సక్రమంగా ఉండదన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే జూనియర్ పంచాయితీ కార్యదర్శులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మోతె మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, సీపీఎం మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, నాగం మల్లయ్య, ఐద్వా మండల నాయకురాలు ములుకూరి మణెమ్మ, డివైఎఫ్ మండల నాయకులు ఎం. సాగర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు సంఘం మండల అధ్యక్షులు సోందు, ఉపాధ్యక్షులు నగేష్, కార్యవర్గ సభ్యులు సంపత్, సతీష్, పూర్ణ చందర్, మురళి, మౌనిక, సింధు, కవిత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల వర్గీకరణ పట్ల తమ వైఖరి తెలపాలి



శాలిగౌరారం 06 ప్రభాతవార్త
ఎస్సీల వర్గీకరణ పట్ల తమ వైఖరి తెలియజేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా కందుకూరి సోమన్న మాదిగ అన్నారు. శనివారం సిఎంఆర్ గార్డెన్‌లో నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి బోడ సునీల్ మాదిగ అధ్యక్షతన జరిగిన తుంగతుర్తి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ విధానంతో ఎస్సీలలోని మెజారిటీ జనాభా కలిగినటువంటి కులాలకు అన్యాయం జరుగుతుంటే సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ డిమాండ్ పట్ల ఎస్సీల పార్టీ బహుజనుల పార్టీ అని చెప్పుకునే బిఎస్పీ ఎస్సీ వర్గీకరణపట్ల తమ స్పష్టమైన వైఖరిని చెప్పకపోవడం సరికాదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత 29 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘ ఉద్యమాలు నడిపిస్తున్న వర్గీకరణ ఉద్యమానికి దేశంలో ఉన్న అన్ని రాజకీయ వివిధ పార్టీలు వర్గీకరణకు మద్దతు తెలిపి మాతో కలిసి పని చేస్తుంటే బిఎస్పీ మాత్రం ఎస్సీల వర్గీకరణపై ఎటు మాట్లాడకుండా ద్వంద వైఖరితో వ్యవహరిస్తుందని అన్నారు. ఈ నెల 7న జరిగే తెలంగాణ భరోసా సభలో బిఎస్పీ అధినేత్రి ఎస్సీ వర్గీకరణ విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి సైదులు, కందుకూరి శ్రీను, దాసు, శ్రవణ్, సోమయ్య, వెంకన్న, ప్రదీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు



వైరా, మే06, ప్రభాతవార్త:
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె. రత్నం, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, మండల రైతుబంధు కన్వీనర్ ఎర్ర మల రవీందర్‌రెడ్డి, గన్నవరం ఎంపిటిసి, మహిళా సంఘం అధ్యక్షులు సౌజన్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, బిఆర్ఎస్ టౌన్ నాయకులు ఏదునూరి శ్రీను, మరికంటి శివ, కర్నాటి హనుమంతరావు, పసుపులేటి మోహన్ రావు, దాసరి శ్రీనివాసరావు, కార్మిక సంఘం అధ్యక్షులు గంగదేవుల నరేష్, మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా సింగవరపను నరేష్, గుడిద నర్సింహారావు, రమేష్, నాగేశ్వరరావు, నందిగామమనోహర్ పాల్గొన్నారు.

## కేతినేని వంశీధర్‌కు సన్మానం



వైరా, మే06, ప్రభాతవార్త:
వైరాలో కమ్మవారి కళ్యాణ మండపం నిర్మాణానికి సమకరించి 108 వాహనం వైరా ప్రాంతానికి ఇచ్చినందుకు వైరా కమ్మజన సేవా సమితి నిర్వాహకులు కొండబాల, చింతనిప్పు వెంకటయ్య, కట్టా కృష్ణార్జున్‌రావు, సిహెచ్. రాంబాబు, దామ వీరయ్య, పొడపాటి నాగేశ్వరరావు, కాపా మురళీకృష్ణ, మేదరమెట్ల శ్రీనివాస్, బిక్కసాని దామోదర్, మచ్చా బుజ్జి, పారుపల్లి కృష్ణారావు, కేతినేని సుబ్బారావు, సూర్యదేవర శ్రీధర్, జనార్దన్, సిహెచ్. సుధాకర్, ఏనుగు హనుమంతరావు తదితరులు వంశీధర్‌ను సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## జిపి పల్లిలో వ్యక్తిపై దాడి

### -ఇసుక ర్యాంపు నిర్వాహకులుగా గుర్తింపు

చర్ల ప్రభాతవార్త:
చర్ల మండల పరిధిలోని జిపి పల్లి గ్రామానికి చెందిన బోరా పెద్దిరాజు అనే వ్యక్తిపై ఇసుక ర్యాంపు నిర్వాహకులు దాడికి పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం ఇటీవల చర్ల మండలంలో నూతనంగా పలు సొసైటీలకు ఇసుక ర్యాంపులు మంజూరు అయ్యాయి. ఆ ఇసుక ర్యాంపులను నిభందనలకు విరుద్ధంగా నిర్వహించారని పెద్దిరాజు అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. ఈ విషయంపై ర్యాంపు నిర్వాహకులు అతని ఇంటిపై దాడిచేసి గొడవకు దిగినట్లు సమాచారం. దీంతో ఇరువురి మధ్య వాదోపవాదనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పెద్దిరెడ్డిపై సొసైటీ సభ్యులు దాడికి పాల్పడ్డరని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఇసుక ర్యాంపు రేజింగ్ కాంట్రాక్టర్ల ప్రోద్బలంతోనే తనపై సొసైటీ సభ్యులు దాడికి పాల్పడి గాయపరిచారని స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, మే6 ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత, సులభతరమైన కాన్పులను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కోట్యానాయక్ తండా సర్పంచ్ బాణోత్ శ్రీను, వైద్యాధికారి డాక్టర్ అవినాష్ కోరారు. ముత్తితండా గ్రామంలో ఏర్పాటు చేసిన మాత, శిశు సంరక్షణ అవగాహన కార్యక్రమంలో సురక్షిత కాన్పులపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. వైద్యులు అవినాష్ మాట్లా డుతు గర్భిణీస్త్రీలు ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షించు కోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేసుకొని తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. పుట్టిన బిడ్డకు క్రమంతప్పక టీకాలు వేయిం చాలని, ఇతర వ్యాధులనుండిపిల్లలనురక్షించుకోవాలని సూచించారు.




## కుష్టువ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి చికిత్సలు చేయించుకోవాలి

-డా.సుభాష్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కుష్టువ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం వలన అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని నర్సాపురం వైద్యాధికారి డా.సుభాష్ తెలిపారు. డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ శిరీష ఆదేశాలతో నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న గ్రామాలలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించేందుకు శనివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. శరీరంపై బొద్దుభారిన మచ్చలు, రాగిరంగు మచ్చలు ఉండి స్పర్శ తెలియని యెడల కుష్టు వ్యాధి కావచ్చునని ప్రజలు ఇటువంటి లక్షణాలు ఉన్న యెడల సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులకు చూపించుకుని ఉచితంగా చికిత్సలు చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది ఇంటింటికి తిరిగి 40 మంది అనుమానితులను గుర్తించారు. జిల్లాలో పనిచేస్తున్న ఏడుగురు డీపీఎంవోలు, 40 మందిని పరీక్షించి ఎవరిలో కుష్టు వ్యాధి లేదని నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవోలు ముత్యాలరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, మోహన్, వెంకటేశ్వరరావు, గనియా, హెల్త్ సూపర్‌వైజర్‌లు లక్ష్మీ, రమణమ్మ, వైద్యసిబ్బంది బాబురావు, పలువురు ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-ఐఎఫ్‌టియు

చర్ల ప్రభాతవార్త:

మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని గత రెండు రోజుల కిందట మిషన్ భగీరథ అధికారులకు తప్పుడు లెటర్ రాసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్య కార్యకర్తల సమావేశం చర్ల మండల కేంద్రంలో డీవీకే భవనంలో శనివారం జరిగింది. ఐఎఫ్‌టియు చర్ల నాయకులు మునిగాల శివ ప్రశాంత్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ కార్మికులు నిత్యం ప్రజలతో ఉంటూ ప్రతిరోజు మంచినీరు ప్రజలకు అందిస్తూ సక్రమంగా విధులు నిర్వహిస్తూ ఉంటున్నారు. చర్ల మండలంలో ఉన్న కొన్ని గ్రామాల ప్రజల పేరుతో కక్షపూరితంగా కార్మికులపై తప్పుడు రాతలు రాసి వారిని ఇబ్బంది పెట్టాలని చేస్తున్నారు. చర్ల మండలంలెఓ ఎప్పటికప్పుడు సూపర్వైజర్‌పై ఆఫీసర్లు ప్రతిరోజు వారి పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తున్నారు. కార్మికులపై తప్పుడు ఆరోపణని మానుకోవాలని ఆయన అన్నారు. ఈ విషయంపై అధికారులు కూడా దృషి పెట్టి లెటర్ ఎక్కడి నుంచి వచ్చిందో ఎవరు రాశారో విచారణ చేసి, ఇటువంటి తప్పుడు రాతలు రాసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ఇటువంటి విషయం పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐఎఫ్‌టియు మిషన్ భగీరథ కార్మిక సంగం చర్ల మండల కార్యదర్శి రెడ్డి, అధ్యక్షులు వినయ్, సభ్యులు రాజేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

-కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

-గ్రామస్తుల సమస్యలు పరిష్కరించడానికి కృషి

-ఎమ్మెల్యే పొదెం వీరయ్య



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న ములకనాపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య ఆధ్వర్యంలో ఈ భారీ చేరికలు



జరిగాయి. ములకనాపల్లి గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో పొదెం వీరయ్య మాట్లాడుతూ .. ములకనాపల్లి ములకనాపల్లి గ్రామసమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎసైండ్ భూమి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళి సర్వే చేయించి అర్హులైన గిరిజనులందరికి పట్టాలు అందేవిధంగా చర్యలు చేపడతామని, గ్రామస్తులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజల, ఆదివాసీల బ్రతుకులు బాగుపడతాయని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రైతులు సంతోషంగా ఉంటారని, రైతులు సమస్యలు తీర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని ఆయన వివరించారు. అనంతరం సుమారు 200ల మంది వివిధ పార్టీలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీటీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి, దుమ్ముగూడెం మండల పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, నాయకులు దర్శి సాంబశివరావు, కనుబుద్ధిదేవా, లంకా శివకుమార్, సాల్మన్, ములకనాపల్లి గ్రామస్తులు పోంద్రు దుర్గారావు, సోడి సందేశ్వరరావు, సున్నం భద్రరాజు, సున్నం భీమయ్య, ఇర్ప తిరుపతిరావు, గోండ్రు రాంబాబు, తుర్రం నరేష్, గోండ్రు రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మోటార్ సైకిల్‌ల దొంగను అరెస్ట్ చేసిన భద్రాచలం పోలీసులు

-రెండు మోటార్ సైకిల్‌లు రికవరీ

భద్రాచలం క్రైం ప్రభాతవార్త:



భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణంలో మోటర్ సైకిల్‌ల దొంగతనాలు చేస్తున్నాడని పక్కా సమాచారంతో భద్రాచలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేయగా భద్రాచలం పట్టణానికి చెందిన కొండపల్లి శంకర్‌ను భద్రాచలం పోలీస్‌లు సీసీ కెమరాలు సహాయంతో పసిగట్టి చాకచక్యంగా పట్టుకొని తనదైన శైలిలో విచారించగా, మాస్టర్ తాళపు చేవి సహాయంతో భద్రాచలం పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్, ముత్తూట్ ఫైనాన్స్ ముందు నిలిపి ఉంచిన మరొక మోటర్ సైకిల్‌ను కూడా దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నాడు. మోటర్ సైకిల్‌కి సంబంధించినటువంటి ఎటువంటి పత్రాలు లేకుండా తాకట్టు పెట్టుకున్న సారపాకకు చెందిన గంట నరసింహారావును కూడా అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేయడం జరిగింది. భద్రాచలం పట్టణం, పరిసర ప్రాంతాలలోని కొంతమంది వడ్డీ వ్యాపారులు ఎటువంటి ఒరిజినల్ పత్రాలు లేని, మోటర్ సైకిల్‌లను ఓనర్‌లను విచారించకుండా తనఖా పెట్టుకుని అప్పులు ఇస్తున్నట్లుగా పోలీసు దృష్టికి వచ్చిందని, ఈ విధంగా ఎవరైనా నేరస్తులకు సహకరించినట్లయితే వారిని కూడా దొంగతనం కేసులలో అరెస్టు చేయడం జరుగుతుందని పోలీస్‌లు హెచ్చరించారు. పోలీసుల కళ్ళుగప్పి తప్పించుకు తిరుగుతున్న దొంగను చాకచక్యంగా అరెస్టు చేసిన భద్రాచలం పోలీసులను ఏఎస్పి పారితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్ఐలు శ్రీకాంత్, మధు ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో ఎంసెట్ మోడల్ పరీక్ష

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన అనగా సోమవారం ఎంసెట్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్‌బాబు తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాలకు చెందిన సెల్ నెంబర్ 9866810122 కు సంప్రదించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. విద్యార్థులు పోటీ పరీక్షలు రాయడం ద్వారా విద్యార్థులకు అనుభవంతో పాటు నైపుణ్యం పెరుగుతుందని ఆయన తెలియజేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగే మోడల్ ఎంసెట్ పరీక్షను భద్రాచలంతో పాటు చుట్టుపక్కల మండలాలకు చెందిన విద్యార్థులు ఉపయోగించుకోవాలని మాగంటి రమేష్‌బాబు పిలుపునిచ్చారు.

## విద్యుత్ భద్రతా, పొదుపు సూచనల వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరణ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ఈ నెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరుగుతున్న విద్యుత్ భద్రత వారోత్సవాలలో భాగంగా శనివారం విద్యుత్ అధికారులు భద్రాచలం డివిజన్ కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా బయలు దేరి రెడ్డిసత్రంలో ఏర్పాటు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డివిజనల్ ఇంజనీర్ జీవన్‌కుమార్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వేణు విచ్చేశారు. అనంతరం విద్యుత్ భద్రతా మరియు పొదుపు సూచనలు తెలియజేసే వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు మైథిలి, ఉపేందర్, రోహిణి, జ్యోతి, సబ్ ఇంజనీర్‌లు రాజారావు, హరి, తరుణ్, అధికారులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను తనిఖీచేసిన అదనపు కలెక్టర్



**జనగామ టౌన్, మే6 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రకృతివనాలు, నర్సరీలు డిమాండ్‌కు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేయాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాలు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు సేద తీరేందుకు మెయింటనెన్స్ చేయాలన్నారు. క్రీడాప్రాంగణాలను, వైకుంఠధామాలు, రోడ్లపరిశుభ్రత, పరిరక్షణకోసం ప్రత్యేకంగా సిబ్బంది పనిచేయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న వెస్,నాన్‌వెజ్ మార్కెటన పనులను వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్లు, సిబ్బందిని ఆయన ఆదేశించారు. అనంతరం జనగామ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగర పరిధిలోని ల్యాండ్‌పుల్లింగ్ అంశంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో రికార్డు గదిని పరిశీలించి ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆయన సూచించారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ జె.రజిత, జనగామ తహసీల్దార్ రవీందర్, డీఇ చంద్రమౌళి, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**కోదాడ రూరల్, మే 6 ప్రభాతవార్త**
దేశంలో ఎక్కడా లేని విధంగా జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఏఆర్ఏఆర్ ఫంక్షన్ హాల్లఓ కోదాడ నియోజకవర్గ స్థాయిలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్ అన్నారు. సమగ్రమైన సమాచారంతో, వాస్తవికతతో కూడిన వార్తలకు ఆదరణ, గుర్తింపు లభిస్తుందన్నారు. జర్నలిజం ఉద్యోగం కాదు సామాజిక భాద్యత అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 20 వేల మంది జర్నలిసుట్లకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించామన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించినందున సీఎం కెసిఆర్ ప్రెస్ అకాడమీకి రూ. 42 కోట్ల సంక్షేమ నిధులు ఇచ్చారని, 90 శాతం జర్నలిస్టులు మధ్యతరగతి వారు, ఆర్థిక స్థోమత లేని వారు ఉన్నందున కోదాడ నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన భాద్యత జర్నలిస్టులపై ఉందని, అప్పుడే జర్నలిస్టులకు గౌరవం పెరుగుతుందన్నారు. సామాజిక మార్పుకు నాంది జర్నలిస్టులు అన్నారు. అనంతరం జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య వివాహ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్, ఐజేయు జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య, హరికిషన్, బంకా వెంకటరత్నం, వంగవీటి శ్రీనివాసరావు, తోటపల్లి నాగరాజు, కుడుముల సైదులు, చెరుకుపల్లి శ్రీకాంత్, తంగెళ్లపల్లి లక్ష్మణ్, నజీర్, గంధం వెంకటనారాయణ, చింతలపాటి సురేష్, చీమ చంద్రశేఖర్, గోపాలకృష్ణ, శ్రీహరి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పార్కు ఆధునికీకరణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్



**కోదాడ టౌన్, మే 6 ప్రభాతవార్త**
కోదాడ పురపాలక సంఘం పరిధిలో ఉన్నటువంటి గాంధీ పార్కు ఆధునికీకరణ పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ పార్కులో చేపట్టిన ఆధునికీకరణ పనులు వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చివరి దశకు చేరిన వివిధ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాంధీ పార్కు స్థలాన్ని మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేక పార్కుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ పార్కులో చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు, వృద్ధులు కాసేపు కూర్చుని సేద తీరేలా బల్లాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చుట్టూరా వాకింగ్ ట్రాక్, ఆహ్లాదానిచ్చే మొక్కలు, పచ్చని గార్డెనింగ్‌తో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. త్వరలోనే పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల రాజు, డీఈ పిచ్చయ్య, శేఖర్, దొంగరి బాబు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగిన పరిష్కరించేందుకు కృషి



**కోదాడ టౌన్, మే 6 ప్రభాతవార్త**
కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని బదిలీపై వచ్చిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్య తెలిపారు. కోదాడ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అడిషనల్ జడ్జిగా తన పరిధిలోని కేసులను త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. న్యాయవాదులు, సిబ్బంది సహకారంతో విధులను నిర్వర్తించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జురావు, ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, కోశాధికారి జానిపాషా, క్రీడా కార్యదర్శి అర్వపల్లి పవన్, దొడ్డ శ్రీధర్, నాగరాజు, చలం, హేమలత, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎర్రవరం వాసికి డాక్టరేట్



**కోదాడ రూరల్, మే 6 ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఎర్రవరం గ్రామానికి చెందిన షేక్ హసన్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో తమిళనాడులో అలగప్ప విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి టాప్‌టెన్ ర్యాంకు సాధిం చారు. నాలుగు సంవత్స రాల పాటు ఎఫెక్టు ఆఫ్ ఏరోబిక్ సర్క్యూ ట్రెనింగ్ అండ్ సస్పెన్షన్ ట్రెనింగ్ సెలెక్టెడ్ పర్ఫార్మెన్స్ పారామీటర్ ఆఫ్ సీనియర్ అథ్లెటిక్స్ టాపిక్ మీద నాలుగు సంవత్సరాలు పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. పిహెచ్‌డి సాధించేందుకు సహకరించిన కుటుంబ సభ్యులు, మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.




# శేషుకుమార్ సేవలు చిరస్మరణీయం



**చింతకాని, మే 6, ప్రభాతవార్త :**
పీహెచ్‌సీలో సీనియర్ సహాయకురాలుగా పనిచేసిన శేషుకుమార్ సేవలు మరువలేనివని కొత్తగూడెం వైద్యకశాశాల ఆర్ఎంఓ డా॥ నాగేశ్వరరావు శనివారం పేర్కొన్నారు. ఇక్కడ పనిచేసి కొత్తగూడెం శిక్షణా కళాశాలకు పదోన్నతిపై వెళ్ళిన శేషును సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శేషుకుమార్‌ను సాలువాలు, పూలబోకెలతో ఘనంగా సన్మానించారు. 2013లో పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి శేషుకుమార్ చేసిన సేవలు అందరి మన్ననలు పొందాయన్నారు. 10ఏళ్ళలో ఎన్నడూ ఎవ్వరినీ నొప్పింపలేదని సుమారు 90మంది సిబ్బందికి ఆయన తలలో నాలుకలా పనిచేసారని కొనియాడారు. మున్ముందు ఇదే తరహాలో విధులను నిర్వర్తించి మంచి పేరు గడించాలని వారంతా ఆకాంక్షించారు. ఆశా కార్యకర్తలు, సిబ్బంది మెమెంట్‌తో సత్కరించి ఆయనకు వీడ్కోలు పలికారు. శేషుకుమార్ మాట్లాడు తూ.... తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మండల వైద్యాధికారి డా॥ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా॥ దేవిశ్రీ, సూపర్‌వైజర్లు జైపాల్, పిహెచ్‌సీ సిబ్బంది అరుణ, సౌజన్య, పద్మాబాయి, ఎఎన్ఎంలు, ఆయుష్ సిబ్బంది, ఎల్‌టీ, డీఈవో, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా మలుపు సొసైటి ఏర్పాటు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ మహానగరంలోని మండి బజార్‌లో గల మలుపు కార్యాలయంలో వరంగల్ జిల్లా మలుపు సొసైటి నూతన కార్యవర్గాన్ని మలుపు సొసైటి రాష్ట్ర ప్రతినిధి మాజీ కార్పొరేటర్ జన్ను అహారోను అధ్యక్షతన శనివారం నియమించారు. జిల్లాలో లేట్ క్యాంపు సంస్థ ద్వారా 400 మంది తోళ్ల పరిశ్రమల వృత్తి నైపుణ్యాలపై మద్రాస్ వరంగల్ పట్టణాల్లో వృత్తి శిక్షణను పూర్తి చేశారు. వీరికి ఉపాధి లేక వివిధ పనుల్లో పనిచేస్తున్నారు. వీరిని ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా వారికి ఆర్థిక అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికి కృషి చేయుటకు నూతన కమిటీని ఎన్ను కున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా జన్ను కోర్నేలు, ఉపాధ్యక్షులుగా జన్ను లక్ష్మణ్, కార్యదర్శిగా దామెర సారయ్య, సహాయ కార్యదర్శిగా పోగుల సృజన్, కోశాదికారిగా దండు చక్రపాణి, కార్యవర్గ సభ్యులుగా జన్ను ఎల్లయ్య, చింత రాజు, సామర్ల కిరణ్, గణపతిలను ఎన్నుకున్నారు.

## ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**వేలేరు ప్రభాతవార్త మే 06:**
నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కార్ డ్రైవింగ్ శిక్షణ శిబిరాన్ని ఎ సర్పంచ్ కాయిత మాధవరెడ్డి ప్రారంభించినట్లు ఫౌండేషన్ సీఈవో భరత్ తెలిపారు. నిరుద్యోగ యువతకు తమ ఫౌండేషన్ తరుపున సెల్ఫ్ ఎంప్లాయిమమెంట్ అనే నినాదంతో వివిధ రంగాల్లో రాణించేందుకు ఉచిత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.శిక్షణ అనంతరం సర్టిఫికెట్ తో పాటు ఎంప్లాయిమెంట్ కూడా చూపించ డానికి కృషి చేస్తామని తెలిపారు.




# ఆటో బైక్ ఢీ - కొత్తగూడెం వాసి మృతి

జూలూరుపాడు, మే 6 - (ప్రభాతవార్త): మండలంలోని కొమ్ముగూడెం గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెం శ్రీనగర్‌కాలనీకి చెందిన భరత్‌కుమార్ గార్లొడ్డులో శ్రీలక్ష్మీనరసింహస్వామి దైవ దర్శనం చేసుకొని కొత్తగూడెం వైపు వెళ్తుండగా, అదే సమయంలో కొత్తగూడెం నుంచి జూలూరుపాడుకు వైపునకు వసునతన్న ఆటోను, దాని డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ భరత్‌కుమార్‌ను ఢీ కొనగా తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటనా స్థలం నుంచి కొత్తగూడెం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి గుగ్గిల వీరభద్రం ఫిర్యాదు మేరకు జూలూరుపాడు ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉంచారు. కుటుంబ సభ్యులు బోరున విలపించారు.





## మాలమహానాడు మహిళా అధ్యక్షురాలుగా బెజ్జం స్వర్ణలత

కొత్తగూడెం టౌన్, మే 6 - (ప్రభాతవార్త): మాలమహానాడు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలుగా బెజ్జం స్వర్ణలత నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గంలో మహిళా మాల మహానాడు బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. మాలమహానాడు బలోపేతానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం కల్పన, కుంచె లావణ్య, రెంటపల్లి మాధవీలత, వసుంధర, జయమ్మ పాల్గొన్నారు.



## గ్రామ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు మద్దతు

### - ఉద్యమిస్తేనే సమస్య పరిష్కారం : జీవీకే

కొత్తగూడెం, మే 6 - (ప్రభాతవార్త):



గ్రామ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, ఉద్యమిస్తేనే సమస్య పరిష్కారం అవుతాయని సీనియర్ న్యాయవాది మనోహర్‌రావు అన్నారు. సమస్యలు లేని తెలంగాణలో సమస్యలు సృష్టిస్తున్న కేసీఆర్ స్వరాష్ట్రంలో ఉద్యమించిన యువతకు కష్టాలు తప్పవా అంటూ ప్రశ్నించారు. కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌లో చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అనేక వర్గాలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మెబాట పడుతున్నారని, కేసీఆర్ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలు వల్ల తెలంగాణ ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## మాజీ ఉద్యోగి మృతికి ఎమ్మెల్యే సంతాపం

చుంచుపల్లి, మే 6 - (ప్రభాతవార్త): మండలంలోని చుంచుపల్లి తండాలో గుండెపోటుతో మృతి చెందిన స్పాంజి ఐరన్ మాజీ ఉద్యోగి ఉమా ప్రసాద్ శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట సర్పంచ్ ధనలక్ష్మీ, ఉప సర్పంచ్ శ్రీహరి, బీఆర్ఎస్ నాయకులు రాజా, కాంట్రాక్టర్ సురేష్, బాబురావు, రమేష్‌లు పాల్గొన్నారు.



## వీవోఏల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలి

### - టీడీపీ వైరా నియోజకవర్గ నాయకుడు ఆరెం రామయ్య

జూలూరుపాడు, మే 6 - (ప్రభాతవార్త):




స్వయం సహాయక మహిళా సంఘాలు తీసుకున్న రుణాల రికవరీ కోసం పని చేస్తున్న వీవోఏల సమస్యలు పరిష్కరించాలని 20 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని టీడీపీ వైరా నియోజకవర్గ నాయకుడు ఆరెం రామయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వీవోఏల దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. వీవోఏలు గత 20 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ స్పందన లేదని రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వీవోఏల గుర్తింపు కార్డులు, ట్యాబ్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడియాల ఉమా, మోదుగు బాల కోటేశ్వరి, రుక్మిణి, బాపట్ల సత్యవతి, వీణరావ్, రామకృష్ణ, కవిత, లక్ష్మీ, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## షేక్ బుడెన్ మృతికి సంతాపం

చుంచుపల్లి, మే 6 - (ప్రభాతవార్త): మండలంలోని పెనగడప గ్రామంలో అనారోగ్యంతో షేక్ బుడెన్ మృతి చెందారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మృతదేహానిన సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ నాయకులు హమీద్, నీడాల సుధాకర్, ఖలీల్, మౌలా సాహెబ్, మన్నే రవి గ్రామస్తులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

### -సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ

భువనగిరి ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరిం చాలని సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అన్నారు. భువనగిరి మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు మద్దతునిచ్చి మాట్లాడుతూ.. సెక్రటరీల యొక్క సకల సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటూ వారి పట్ల సవతి తల్లి ప్రేమ కనబరుస్తుందని వారన్నారు. ముగిసిన ప్రొబిషన్ పిరియడును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన జీవోకు కట్టుబడి వారిని క్రమబద్ధీకరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ప్రాథమిక అవసరాలు తీరని రూ.15వేల జీతాలతో 50/60 కిలోమీటర్లు ప్రయాణం చేసి వారు విధులు నిర్వహిస్తున్న రెగ్యులరైజ్ చేయడంలో ప్రభుత్వం మూర్ఖంగా వ్యవహరిస్తుందన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

జూలూరుపాడు, మే 6 - (ప్రభాతవార్త):



మండలంలోని సూరారం గ్రామంలో ఇటీవల కాలంలో బోల్తా పడి మరణించిన మాలోత్ వంశీ కుటుంబాన్ని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ విజయబాయి పరామర్శించారు. ఆమె వెంట సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ మధుసూదన్‌రావు, బానోత్ హాతీరాం, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, గుంటక నరసింహ్, గుగులోత్ వీరన్న, అల్లాడి లింగారావు, చింతా నరసింహారావు, బొర్రా రామారావు, దరావత్ భీముడు ఉన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు అవగాహన

చండ్రుగొండ, మే 6 - (ప్రభాతవార్త): చండ్రుగొండ సబ్ స్టేషన్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాలను శనివారం డివిజనల్ ఇంజనీర్ శేషాద్రి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. విదునయత్ సిబ్బంది లైన్‌లో పనిచేసే టప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, భద్రత పరికరాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ ఎండీ యాసిన్, ఏఈలు నరసింహారావు, సతీస్, కిషన్, తరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.



## అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన అంబోజు అనిల్‌కుమార్

### -అభినందించిన డీసీపీ రమేష్‌చంద్ర

భువనగిరి, ప్రభాతవార్త : సీఏఆర్ భువనగిరి హెడ్ క్వార్టర్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అంబోజు అనిల్ కుమార్ ఈ నెల 12 నుండి 20 వరకు సౌత్ కొరియాలో జరిగే ఏషియన్ పసిఫిక్ మాస్టర్ గేమ్స్ -2023 అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటున్న సందర్భంగా యాదాద్రి డీసీపీ రమేష్‌చంద్రను శనివారం కలిసి ఆశీస్సులు కోరారు. ఈ సందర్భంగా డీసీపీ రమేష్‌చంద్ర మాట్లాడుతూ .. అంతర్జాతీయ క్రీడల్లో విజేతగా నిలిచి పోలీసు డిపార్ట్మెంట్‌కు, మన రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోలీసు క్రీడాకారులకు పోలీసు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉండి ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. సౌత్ కొరియా పర్యటన విజయవంతం కావాలని ఆశీస్సులు అందజేశారు.

## నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ
# మిలీషియా సభ్యుడు, ముగ్గురు కొరియర్లు అరెస్టు

**- వివరాలు వెల్లడించిన**

**జిల్లా ఎస్పీ వినీత్**



కొత్తగూడెం క్రైం, మే 6 - ప్రభాతవార్త: విశ్వసనీయ సమాచారం మేరకు చర్ల బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు ఉన్నారనే సమాచారంతో చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, సీఆర్పీఎఫ‌న 141 బెటాలియన్ పోలీసులు కలిసి సంయుకతంగా తనిఖీలు చేపట్టారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన పెదనద గెల్లూరు ఆర్పీసీ మిలీషియా సభ్యుడు, మరో ముగ్గురు కొరియర్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 44 జెలిటిన్ స్టిక్స్, దాదాపు 16 మీటర్ల పొడవు గల కార్డెక్స్ వైర్‌ను స్వాధీన పర్చుకొని వారిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వినీత్ వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా తర్రెం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న గెల్లూరు పంచాయతీ పెద్ద గెల్లూరు గ్రామానికి చెందిన వద్దం కళ్లు, హెమ్లా భీమా, చర్ల మండలం పోచమ్మగూడెం లెనిన్ కాలనీకి చెందిన మడకం దినేష్, తాతి సోమలు ఉన్నట్లు చెప్పారు. అరెస్టు అయిన సభ్యులు గత రెండు సంవత్సరాల కాలంగా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన విప్లవ ప్రజా సంఘం ఆర్పీసీ పెద్ద గెల్లూరు మిలీషియా సభ్యులుగా పనిచేస్తున్నారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ జేగురుగొండ ఏరియా కమిటీకి చెందిన రతన్ అనే సాయుధ దళ సభ్యుడు, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ 9వ ప్లాటూన్‌కి చెందిన గంగాఅనే సాయుధ దళ సభ్యుడి ఆదేశాల మేరకు వీరు నలుగురు కలిసి పేలుడు పదార్థాలు సేకరించి తిరిగి మావోయిస్టు పార్టీ వారికి ఇవ్వడానికి వెళ్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ఈ విలేఖరుల సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, అధికారులు పాల్గొన్నారు.

## జూనియర్ అండ్ ఔట్ సోరినసంగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే పర్మినెంట్ చేయాలి

**- నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు**



కొత్తగూడెం, మే 6 - ప్రభాతవార్త: జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నాచౌక్‌లో గత 9 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న జేపీఎస్ అండ్ ఓపీఎస్‌లకు వెంటనే పర్మినెంట్ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం నిరవధిక సమ్మెకు బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. కేసీఆర్ రెండోసారి సీఎం అయిన తర్వాత 9355 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకం నోటిఫికేషన్ ఇస్తే సుమారు 15 లక్షల మంది ఈ ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకున్నారని అన్నారు. వీళ్ల మూడు సంవత్సరాలు పనిచేసిన తర్వాత 4వ గ్రేడ్ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేస్తామని సీఎం చెప్పి ఇప్పుడు మాట తప్పుతున్నారని అన్నారు. తెలంగాణ వస్తే ధర్నా చౌక్‌లు ఉండవని చెప్పారని, కానీ ఇప్పుడు అందరూ ధర్నాలు చేసే పరిస్థితి నెలకొందని అన్నారు. గత తొమ్మిది రోజులుగా మండుటెండల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వారిలో సగం మంది మహిళలే ఉన్న కనీసం స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి,ప్రభుత్వ విప్ వీరి వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోనిశెట్టి వెంకటేశ్వర్లు, మనుపురి ప్రభాకర్, రవీందర్, కటికల రంజిత్, మాదారపు లక్ష్మణ్, హరిహరన్, ప్రసాద్, నరేందర్, శ్రీను, వీరన్న, కిరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం దక్కే వరకు విశ్రమించొద్దు

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం, మే 6 - ప్రభాతవార్త: బహుజనుల చూపు సింహాసనం వైపు చూడాల్సిన సమయం ఆసన్నమైందని, రాజ్యాధికారం దక్కేంత వరకు విశ్రమించొద్దని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద పలువురు బీఎస్పీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రతీ గ్రామానికి, ప్రతీ ఇంటికి బీఎస్పీని చేరువ చేద్దామని, అందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలు చేస్తుందని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఒకటవ తేదీన జీతాలు కూడా ఇవ్వలేని అసమర్థ స్థితిలో ప్రజావ్యతిరేక పాలనను సాగిస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పాయం శారద, బండ సంజీవ్, గుమ్మడి లక్ష్మీ, కంగల రాములు, తునికిపాటి బ్రహ్మచారి, పోగుల యాకూబ్, పోగుల అశోక్, బండ కృష్ణవేణి, బండ సౌజన్య పాల్గొన్నారు.

## అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**- బీజేపీ జాతీయ మీడియా సెల్**

**కో ఆర్డినేటర్ రంగాకిరణ్**



చండ్రుగొండ, మే 6 - ప్రభాతవార్త: ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్ ఓబీసీ కేవీ రంగా కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మద్దుకూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. తేమ పేరుతో ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 17 శాతం తేమ ఉంటేనే ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్న నిబంధన ఉండటంతో రైతులకు తడిసిన ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టడానికి కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. ఏ క్షణంలో వర్షం వస్తుందో తెలియని పరిస్థితిలో రైతులు బిక్కుబిక్కు మంటుంటే ప్రభుత్వ అధికారులు మాత్రం ధాన్యం కొనుగోలు చేయకుండా చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజన పతకాన్ని ఈ రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల ఈ రోజు రైతులు పూర్తిగా నష్టపోయారని, అదే ఆ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం చేరి ఉంటే రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మచ్చ, చింతలచెరువు శ్రీనివాస్‌రావు, జల్లారపు శ్రీనివాస్, సాయికిరణ్‌లు పాల్గొన్నారు.




## నేనున్నా నీ కోసం... అధైర్యపడకు... అండగా ఉంటా

**- మానవత్వం చాటుకున్న సర్పంచ్ గద్దల రమేష్**



పాల్వంచ, మే 6 - ప్రభాతవార్త: మండలంలోని దంతెలబోర ఎస్సీ కాలనీ పంచాయతీకి చెందిన సిద్దెల కృష్ణరాజు ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై ప్రమాదవశాత్తు కాలు విరిగింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ గద్దల రమేష్ ఆయన ఇంటి దగ్గరకు శనివారం వెళ్లి పరామర్శించారు. మదుల నిమిత్తం రూ.4 వేలు ఆర్థిక సాయం చేశారు. అధైర్య పడొద్దని, అండగా ఉంటానని, కాలు సెట్ అయ్యేంత వరకు ఆస్పత్రి ఖర్చు అంతా తానే భరిస్తానని అన్నారు.

## నిరుద్యోగ యువ గర్జనకు తరలి రావాలి



లక్ష్మీదేవిపల్లి, మే 6 - ప్రభాతవార్త: నిరుద్యోగులకు భరోసా కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఈ నెల 8వ తేదీ నిరుద్యోగ యువ గర్జనకు కాంగ్రెస్ శ్రేణులు నిరుద్యోగ యువత హాజరుకావాలని జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న పిలుపునిచ్చారు. మండలంలోని మహిళా కాంగ్రెస్ సమావేశం శనివారం జరిగింది. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ సభకు హాజరై నిరుద్యోగుల కోసం నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటిస్తారని తెలిపారు. ఈ డిక్లరేషన్ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, సరోజ, రాజేశ్వరి, శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కొత్తగూడెం టౌన్, మే 6 - ప్రభాతవార్త: సింగరేణి పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్ బీఎంఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జి కే.లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై డైరెక్టర్ (పా) బలరాంను కలిసి శనివారం వినతి పత్రం అందించారు. బీఎంఎస్ ప్రతినిధులు మండ రమాకాంత్, పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ... మాజీ ఉద్యోగులు చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సీపీఆర్ఎంఎస్ కార్డులను ప్రవేశపెట్టిన తర్వాత సింగరేణి ఆస్పత్రుల్లో ఇన్ పేషెంట్‌గా చేరిన మాజీ ఉద్యోగుల నుంచి వైద్య ఛార్జీలను వసూలు చేస్తున్నారని, సీపీఆర్ఎంఎస్ కార్డు నుంచి ఛార్జీలను డెబిట్ చేస్తోందని అన్నారు. ఇది భవిష్యత్తులో కార్పోరేట్ చికిత్స అవసరాల కోసం ఉద్దేశించిన భీమా మొత్తంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి డైరెక్టర్ హామీ ఇచ్చారు.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**కొత్తగూడెం క్రైం, మే 6 - ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినత్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో ఘనంగా డిస్ట్రిక్ట్ పోలీస్ మాన్యువల్ స్పోర్ట్స్ మీట్‌ను ఆయన ప్రారంభించారు. ఇండియన్ నేషనల్ వాలీబాల్ మాజీ ఆటగాడు పాలడుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఎనిమిది ప్లాటూన్స్‌తో స్పోర్ట్స్ కమాండర్ ఆర్ఐ దామోదర్ ఆధ్వర్యంలో



స్పోర్ట్స్ పరేడ్‌ను నిర్వహించారు. నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ ఒత్తిడితో విధులు నిర్వర్తించే పోలీసులకు జిల్లా ఎస్పీ, స్పోర్ట్స్ మీట్‌ని ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నిత్యం మనిషి జీవితంలో క్రీడలు ఒక భాగంగా ఉండాలని అన్నారు. జిల్లాలో మొదటిసారిగా ఈ స్పోర్ట్స్ మీట్‌ను ఏర్పా టు చేయ డం చాలా సంతో షం గా ఉందని అ న్నా ర ు. అనం తరం స్పోర్ట్స్ మీట్ ప్రారం భ సూచికగా పావురాలను, బెలూన్లను గాలిలోకి వదిలారు. పోలీసు అధికారులు, సిబ్బందికి మూడు రోజుల పాటు జరగనున్న ఈ స్పోర్ట్స్ మీట్‌లో 100 మీటర్ల పరుగుపందెం, 200



మీటర్ల పరుగుపందెం, రిలే, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, డిస్కస్ త్రో, షాట్‌పుట్, షటిల్, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరే షన్స్ టి.సాయిమ నోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, భద్రాచలం ఏఎస్పీ పంజక్ పరితోష్, డీఎస్పీలు రెహమాన్, రమణ మూర్తి, రాఘవేంద్రరావు, జిల్లాలోని పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్అదాలత్‌ను విజయవంతం చేయండి

## - జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి భానుమతి

**కొత్తగూడెం లీగల్, మే 6 - ప్రభాతవార్త:**



జిల్లా కోర్టులో వచ్చేనెల 10వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. శనివారం కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసుల్లో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీపడటం వల్ల కక్షిదారులకు సమయం, డబ్బు వృదా కాదని అన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారీగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామారావు, సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, గాదె రామచంద్ర రెడ్డి, రావి విజయ్‌కుమార్, అంబటి రమేష్, భాగం మాధవరావు, కిషన్‌రావు, జీవీకే మనోహర్‌రావు, జీపీ బాబురావు, చెన్నారెడ్డి, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ శివప్రసాద్, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ రామకృష్ణ, జిల్లా ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ రాజమల్లు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## -ప్రభుత్వ విఫ్ రేగా

**పినపాక ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఉచిత మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ప్రభుత్వ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఉప్పాక గ్రామంలో సుమారు రూ.14లక్షల వ్యయంతో నిర్మించుకున్న పల్లె దవాఖాన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంతారావు స్థానిక ప్రజాప్రతనిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పల్లె దవాఖానల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల ప్రజలపై వైద్య పరంగా ఆర్థిక భారం తగ్గటమే కాకుండా పల్లె దవాఖానల ఏర్పాటుతో వైద్యపరంగా గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని, ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా పట్టణాలకు వెళ్లి కార్పొరేట్ దేశాలలో వైద్యశాలలో లక్షలు ఖర్చు పెట్టే ఆర్థిక భారం తగ్గుతుంది అన్నారు. పల్లె దవాఖానలో ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. పేద బడుగు బలహీన మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల ఆరోగ్యంపై సీఎం కేసీఆర్ నేతృత్వంలో



ప్రభుత్వ పల్లె దవాఖానలో ప్రైవేట్ దవాఖానల కంటే మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.

**-బాధిత కుటుంబాలను పరామర్శించిన విఫ్ రేగా :** మండలంలో శనివారం పర్యటించిన ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు పలువురి బాధ్యత కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జానపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ముళ్ళపూడి సత్యనారాయణను కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ బయ్యారం గ్రామానికి చెందిన బుయ్యావరపు శ్రీనివాసరావు పోస్టల్ శాఖలో విధులు నిర్వహిస్తూ శనివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకొని మృతుని కుటుంబ సభ్యుల్ని కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉప్పాక గ్రామానికి చెందిన మార్త ఇస్తారయ్య అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించారు. అదేవిధంగా పినపాక మండల ప్రముఖ దినపత్రికకు రిపోర్టర్‌గా పనిచేస్తున్న సనప భరత్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటుండగా భరత్‌ను కలిసి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, జడ్పిటీసి దాట్ల సుభద్ర వాసుబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, పిఏసిఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు రవి శేఖర్‌వర్మ, బత్తుల వెంకటరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ పొనుగోటి కామేశ్వరరావు, కొండేరు రాము, కటకం గణేష్, పార్టీ సీనియర్ నాయకులు కొల్లేటి భవాని శంకర్, దాట్ల వాసుబాబు, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# మృతురాలి కుటుంబానికి సహాయం

**పినపాక ప్రభాతవార్త:** మండల పరిధిలోని తోగూడెం గ్రామపంచాయతీ గోపాలరావుపేట గ్రామానికి చెందిన అనిపిద్ధి సుభద్ర(48) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల బిజెపి అధ్యక్షులు దూళిపూడి శివప్రసాద్, నేను సైదం సోషల్ రెస్పాన్సిబిలిటి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తారప్రసాద్ మృతురాలి కుటుంబ సభ్యులను శనివారం స్వయంగా కలిసి పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులను శనివారం స్వయంగా కలిసి పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. బీజేపీ బూత్ అధ్యక్షులు గంపా చంద్రకుమారి, బీజేపీ మండల గిరిజన మోర్చా అధ్యక్షులు ఎట్టి సర్వేశ్వర రావు, సాయికుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# టెన్నిస్ క్రీడా ప్రాంగణంను ప్రారంభించిన మంత్రి పువ్వాడ



ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.96లక్షల వ్యయంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించిన 3 సింథటిక్ టెన్నిస్ కోర్టులను మంత్రి పువ్వాడ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యానికి ఇది తార్కాణమని, ప్రతిభ కల్గిన ప్లేయర్లను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం అందుకు తగ్గట్లు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోకుండా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మించిన మూడు టెన్నిస్ కోర్టుల ద్వారా క్రీడాకారులు మంచి శిక్షణ పొంది జాతీయ స్థాయిలో ఖమ్మం జిల్లా ప్రతిష్టను దేశ స్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. పటేల్ స్టేడియంలో ఇప్పుడు అన్ని క్రీడలకు వేదికగా మారిందని, స్టేడియంకు కొత్త సౌకర్యాలు జోడించి అందమైన కళాఖండాలతో కొత్త రూపురేఖలు సంతరించుకున్నాయని అన్నారు. కోటి రూపాయలతో కార్యాలయ స్థలం, రూ.25లక్షలతో స్కేటింగ్ రింక్, స్టేడియంలో క్రికెట్ టర్ఫ్ వికెట్, అథ్లెటిక్స్ సాండ్ ట్రాక్, అథ్లెటిక్స్ ఇండోర్ స్టేడియం ఇలా అనేక క్రీడలకు ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసుకున్నాం అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన అనేక సౌకర్యాలు లేక అస్తవ్యస్తంగా ఉండేదని అన్నారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత చాలా దృఢ సంకల్పంతో నిశ్చయించామన్నారు. స్పోర్ట్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడం ద్వారా ఖమ్మంను స్పోర్ట్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలనుకుంటున్నాను అన్నారు. ఇక్కడ చాలా మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉన్నారని, వారి ప్రతిభకు పదును పెట్టడానికి వారికి కావాల్సింది మంచి సౌకర్యాలు కల్పించి క్రీడాకారుల కోసం వసతిని అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, సుడా చైర్మన్ విజయ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా క్రీడా అధికారి పరందామ రెడ్డి, పీఆర్ ఏఈ ఆదిత్యరాజ్, కార్పొరేటర్ చావా నారాయణరావు, పగడాల నాగరాజు, కిసాన్ శ్రీనివాస్, మద్దినేని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## బస్తీ దావాఖానను ప్రారంభించిన మంత్రి పువ్వాడ



ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త: పేదలకు ప్రతి నిత్యం వైద్యం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండాలని బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లోని 34వ డివిజన్‌లో రూ.27.50లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను, యోగ కేంద్రను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. కార్పొరేట్ స్థాయికి మించి ప్రభుత్వం వైద్య సేవలు, చికిత్సలు, శస్త్ర చికిత్సలు అందిస్తుందని పేర్కొన్నారు. పేదలు, సామాన్యుల సౌకర్యార్థం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని అధునాతన సేవలు అందిస్తుందని వివరించారు. ప్రజలు ప్రభుత్వ వైద్యంను సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్, సుడా చైర్మన్ విజయ్, డిసిసిబి చైర్మన్ నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిఎంహెచ్ఓ మాలతి, పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు, కార్పొరేట్ రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, ఆర్జేసి కృష్ణ, ఆత్రీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు




ఖమ్మం, మే 06, ప్రభాతవార్త: ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం హైదరాబాదు నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, సి.ఎం.ఆర్, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇళ్ల స్థలాల వివరాలను అప్లోడింగ్, పట్ట ప్రాంతాలలో రెండు పడకల గదుల నిర్మాణం, 58,59,76,118 ప్రభుత్వ జీవోల చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ పై లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష ఎకరాల వరకు విస్తీర్ణంలో ఆయిల్‌ఫామ్ సాగు చేయడం జరిగిందని, ప్రస్తుత సంవత్సరం 2 లక్షలకు పైగా ఎకరాల లక్ష్యంత కార్యాచరణ తయారు చేశామని, ప్రతి నెల లక్ష్యాలను నిర్దేశించుకొని సాధన దిశగా కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వీపీ. గౌతమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పర్యవేక్షిస్తున్నట్లు,లక్ష్యం సాధిస్తామని అన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఈనిలో రిఫరల్ కేసుల అధిక శ్రద్ధ వహిస్తున్నట్లు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీల ద్వారా ఆరోగ్య కేంద్రాలు నిర్వహణపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం




ప్రకారం చేయవల్సిన క్రమబద్ధీకరణ,, ఆయిల్‌పామ్‌సాగు, ఎ రువుల పర్యవేక్షణ వ్యవస్థ పై జిల్లా కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ కంటి వె లుగు, ఆరోగ్య మహిళ శిబిరాలను జిల్లా కలెక్టర్లు ఎ ప్పటికప్పుడు తనిఖీ చేస్తూ నాణ్యమైన సేవలు ప్రజలు అందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించి రైతుల వద్ద నుంచి జిల్లాల వారిగా సిఎస్ రివ్యూ నిర్వహించారు. అధికంగా పెండింగ్‌లో ఉన్న జిల్లాలు 10 రోజులలో, మిగిలిన జిల్లాలు 3 రోజులలో సీఎంఆర్ రైస్ మిల్ డెలివరీ చేయాలని సీఎస్ తెలిపారు. జీవో 59 కింద 10 వేల 750 మంది దరఖాస్తులు 3 ల క్షల లోపు రుసుము చెల్లించాల్సి ఉందని, వచ్చేవారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల ఎంపిక చేసిన వివరాలు ట్యాబ్‌లో ఎంట్రీ ఎప్పటికప్పుడు జరిగే విధంగా అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా కలెక్టర్లు స్నేహలత, మొగిలి, ఎన్. మధుసుధన్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మమత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### -ప్రారంభించి మందులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ



ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త: అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పేద ప్రజల మమత ఆసుపత్రి, పువ్వాడ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని రవాణా శాఖ మంత్రి, పువ్వాడ ఫౌండేషన్ చైర్మన్ పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఖమ్మం నగరం 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట వద్ద పేదల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంత్రి పువ్వాడ ప్రారంభించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మమత ఆసుపత్రి ఆధ్వర్యంలో గత 10 ఏళ్ళుగా జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో వైద్య శిబిరాలు నిర్వహించి లక్షలాది రూపాయల విలువైన ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. స్థానిక ఆరోగ్య సమస్యలను గుర్తించి, స్థానిక ప్రజలు, అక్కడ ప్రజాప్రతినిధుల కోరిక మేరకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల వద్దకు వైద్యాన్ని అందిస్తున్నందున చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేట్ రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఆర్జేసీ కృష్ణ, క్యాంప్ ఇంచార్జి పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఆందోళన

## -ఇఫ్టూ జిల్లా నాయకులు

## ఆర్.మధుసూధన్‌రెడ్డి



*మణుగూరు రూరల్,మే 06 ప్రభాతవార్త:*
గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జేఏసి ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూధన్‌రెడ్డి గ్రామ పంచాయితీ కార్మికులను కోరారు. శనివారం మండల పరిధిలోని పగిడేరు,సాంబాయిగూడెం వివిధ గ్రామ పంచాయితీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..పిఆర్సీ నివేదిక సూచించినట్లుగా గ్రామపంచాయితీ కార్మికులకు నెలకు రూ.19వేలు వేతనం చెల్లించాలని,లేదా అది అమలయ్యేంత వరకు జీవో నెంబర్ 60 ప్రకారం వివిధ కేటగిరిల వారీగా రూ.15,600, 19,500, 22,750 చెల్లించాలని, మల్టీ పర్పస్ విదానాన్ని రద్దుచేసి ప్రస్తుత జనాబా ప్రాతిపదికలన వర్కర్లను నియమించి పనిభారం తగ్గించాలని తదితర డిమాండ్‌లతో దశల వారి ఆందోళన కార్యక్రమాలకు గ్రామపంచాయితీ కార్మికులు సిద్దం కావాలన్నారు. మే 10నుండి 25వరకు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన సదస్సులు,26వ తేదిన గ్రామ సర్పంచ్‌కు వినతిపత్రం. 29న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఎంపిడివో కార్యాలయాల ముందు ధర్నాలు, జూన్ 12న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముదంఢ ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# సమిష్టి కృషితో విజయాలు సాధించవచ్చు

## - బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న

*మణుగూరు రూరల్,మే 06 ప్రభాతవార్త:*



సమిష్టి కృషితో విజయాలు సాధించ వచ్చునని అందరి కృషి ఫలితంగానే జెన్‌కో అన్ని సంస్థలలో కెల్లా అగ్రగామిగా నిలిచిందని బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న అన్నారు. టిఎస్ జెన్‌కో ఇంటర్ ప్రాజెక్టు క్రికెట్ టోర్నమెంట్ కాకాతీయ థర్మల్‌పవర్ ప్రాజెక్టు భూపాలపల్లిలో గత ఐదు రోజులుగా నిర్వహించగా భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు క్రికెట్ జట్టు మంచి ప్రతిభ కనబరిచి తృతీయస్థానం కైవసం చేసుకుంది. ఈసందర్బంగా జెన్‌కో చీఫ్ బిచ్చన్న జట్టు సభ్యులను అభినందించారు. క్రీడాకారులను సంస్థ ఎప్పుడు ప్రోత్సహిస్తుందని.. క్రీడలతో పాటు విధి నిర్వహణలో అంతే భాద్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఏడిఎం పార్వతి,నరసింహరావు,మేనేజర్ నాగేశ్వరరావు జట్టు సభ్యులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరణ చేసిన ఘనత కేసిఆర్‌దే

*మణుగూరు రూరల్,మే 06 ప్రభాతవార్త:*



గత 22 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఉద్యోగుల కష్టాలను ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరణ చేసిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది కొనియాడారు. శనివారం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సీఎం కేసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం హర్షణీయంగా ఉందన్నారు. అదేవిధంగా ఆరోగ్యఅండ్ ఆర్ధికశాఖ మంత్రి హరీష్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు.

# గుండెపోటుతో పోస్టుమాస్టర్ మృతి

*పినపాక, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని వెంకటరావుపేట గ్రామంలో బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న భుహ్యావరపు శ్రీనివాసరావు గుండెపోటుతో శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. ఇ.బయ్యారంలో గత 20 సంవత్సరాలుగా పోస్టర్ రన్నర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెంకటరావుపేట పోస్ట్ మాస్టర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. శ్రీనివాసరావు మృతి విషయం తెలుకున్న తోటి సహచర ఉద్యోగులు శ్రీనివాసరావు కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఖమ్మం డివిజనల్ ప్రెసిడెంట్ ఎస్.వీ.రమణ, భద్రాచలం బ్రాంచ్ సెక్రటరి జీ.సర్వేశ్వరరావు, ఎఫ్ఎస్‌పీవో కార్యవర్గ సభ్యులు ఎస్.వీ.రావు, మెయిల్ ఓవర్సీస్ సత్యనారాయణ, మణుగూరు సబ్ డివిజన్ బీపీఎం, ఏబీపీఎంలు శ్రీనివాసరావు పార్ధివదేహానికి నివాళులర్పించారు. ఇ.బయ్యారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, మృతుని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శ్రీనివాసరావుకు ఇరువురు కుమారులు ఉన్నారు.

# పాయం యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

*మణుగూరు రూరల్,మే 06 ప్రభాతవార్త:*



పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదినం పురస్కరించుకొని పాయం యువసేన ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మణుగూరు ప్రభుత ్వ వంద పడకల ఆస్పత్రిలో ఉన్న రోగులకు పండ్లు,బ్రెడ్ ప్యాకేట్లను పంఫిణీ చేశారు. తొలుత స్ధానిక బాలవెలుగు విద్యాలయంలో విద్యార్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం విద్యార్ధులకు పుస్తకాలు,పెన్నులు అందజేశారు. అదేవిధంగా అమ్మనాన్న వృద్ధాశ్రమంలో వృద్దులకు ఆహారం,పండ్లు అందజేశారు. పాయం ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవవంతుని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తరుణ్,తిరుమలేష్,మాదాడి రాజేష్,మహబూబ్ పాష,చింతల కృష్ణ, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి ఎంపీపీ కాళిక

*కరకగూడెం,ప్రభాతవార్త:*
కరకగూడెం మండలంలో ఈ నెల 10వ తేదీన రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి,అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు,పర్యటించనున్నారు.పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేస్తారని కరకగూడెం ఎంపీపీరేగా కాళిక శనివారం పేర్కొన్నారు.ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రదాన ఆదాయ వనరు అయిన తునికాకు సేకరనకు సంభందించి గత సంవత్సరం పినపాక నియోజకవర్గంలో సేకరించిన తునికాకు బోనస్ సుమారు రూ.30 కోట్లు చెక్కుల పంపిణీ కార్యక్రమం మంత్రుల చేతుల మీదుగా జరగనుందని, మంత్రుల పర్యటనలో ప్రజా ప్రతి నిధులు,అధికారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. బూర్గంపాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కొమరం రాంబాబు,ఆత్మకమిటి డైరెక్టర్ పెద రామలింగం,సొసైటి డైరెక్టర్ రావుల కనకయ్య,ఎలిపెద్ది శ్రీనివాస్,రేగా సత్యనారయణ తధితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమణాలు పాటించాలి

## డిఆర్‌డిఓ కాళిందిని

*కట్టంగూర్, మే 6 ప్రభాతవార్త*



కొనుగోలు కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని పేర్కొన్నారు. శనివారం మండలంలోని కురుమర్తి గ్రామంలోగల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు.ఈసందర్భంగా ఆమె కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా డిఆర్‌డిఓ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసుకుని రావాలని, అకాల వర్షం నేపథ్యంలో ధాన్యం తడిసిన సందర్భంగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావాలని, వర్షానికి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని జాగ్రత్తపర్చుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎపిఎం చౌగోని వినోద, ఎపిఓ కడియం రాంమోహన్, సిసి కారింగు శంకర్, స్టేట్ రిసోర్స్ పర్సన్ చౌగోని స్వాతి, విఓఎ సాయి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ నాటికి నర్సరీలను సిద్ధంగా ఉంచాలి

## డిఆర్‌డిఓ కాళిందిని

*కట్టంగూర్, మే 6 ప్రభాతవార్త*
మండలపరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలోని నర్సరీలలో జూన్‌లో జరిగే 9వ విడత హరితహారానికి సంబంధించి మొక్కలను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని సూచించారు. శనివారం ఆమె మండలంలోని కురుమర్తి గ్రామంలోని పల్లె ప్రకృతివనం,నర్సరీని ఎంపిడిఓ పోరెండ్ల సునీతతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ కాళిందిని మాట్లాడుతూ నర్సరీకి సంబంధించి మండలంలోని 22 గ్రామపంచాయతీలలో ఖాళీగావున్న స్థానంలో మొక్కలను షిఫ్టింగ్, గ్రేడింగ్ విధానంలో సరిచేయాలన్నారు. అదేవిధంగా ఉపాధిహామీ కూలీలకు సంబంధించి సగటును రూ.272లు పడే విధంగా సాంకేతిక సిబ్బంది సరైన కొలతలను పని ప్రదేశంలో ఇవ్వాలని ఎపిఓ కడియం రాంమోహన్‌కు సూచించారు. కూలీలకు ఎన్ఎంఎంఎస్(నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్) ద్వారా కూలీలకు హాజరు విధానాన్ని తప్పకుండా పాటించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశించారు. పల్లె ప్రకృతివనంలో పెరిగిన గడ్డిని తొలగించాలని ఆదేశించారు. ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎపిఓ కడియం రాంమోహన్, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ భూషణ్‌గౌడ్,ఈసి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే కార్మిక సమావేశాన్ని జయప్రదం చేయండి

రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్



**మామునూర్ ప్రభాతవార్త మే 06:**
మేడే ఉత్సవాల్లో భాగంగా నేడు జనగామ జిల్లా కేంద్రంలో జరిగే కార్మిక సమావేశానికి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికాగోలో చిందిన రక్తం బొట్టు నుండి కార్మికుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న హక్కులను గుర్తు చేసుకుంటూ ఈ మేడే ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఎన్ఆర్ కెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న పాల్గొని కార్మికులు ఏవిధంగా తమ సమస్యలపై పోరు చేస్తూ ముందుకు నడవాలనే విషయాలపై కార్మికులకు తెలియ పరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజిముద్దీన్, దేవురుప్పల బిక్షపతి, బుగులయ్య, రవి, ప్రశాంత్, పాషా, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాలు పంపిణీ



**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 06:**
వరంగల్ త్రినగరి ట్రాఫిక్ పోలీసులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో చలువ అద్దాలు పంపిణీ చేసారు. వేసవి మండుటెండలో రోడ్లపై విధులు నిర్వహించే ట్రాఫిక్ సబ్బంది ఆరోగ్యరీత్యా తమ వంతు సంహకారంగా మాజీ షాప్ డైరెక్టర్ రాజనాల శ్రీహరి కమిషనరేట్ పరిధిలో పని చేసే ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లద్దాలను అందించేదుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో విధులు నిర్వహించే ట్రాఫిక్ సేవలు అభినందనీయమని ఇదే పద్దతిలో సేవలు అందించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా ట్రాఫిక్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని అశ్రద్ధ వహించ వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఏసిపి మధుసూదన్, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.బాబులాల్, హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ టి.రవికుమార్, ఖాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఎ.రామకృష్ణ, ట్రాఫిక్ శిక్షణకేంద్రం ఇన్స్‌పెక్టర్ విజయ్ కుమార్, ఎస్సైలు రాజేశ్, నవీన్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శోభన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నరేందర్‌కు కార్పొరేటర్ శుభాకాంక్షలు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీద శంకుస్థాపన చేసిన శుభ సందర్భంగా శనివారం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినూత్న రీతిలో డ్రై ఫ్రైట్స్‌తో కూడిన బొకేను అందించి శాలువాతో సన్మానించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శులు శ్రమదానం



**కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:**
9వ,రోజు నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం పరిసరాలలో మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు శ్రమదానం నిర్వహించారు. చీపుర్లు చేతపట్టి ఊడ్చి శుభ్రం చేశారు. చెత్త,చెదారంను కూడా తొలగించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు గుగులోత్ నెహ్రూ, ఉపాధ్యక్షులు బానోత్ రవికుమార్, జనరల్ సెక్రటరీ పెంద్ర అనిల్‌కుమార్, జాయింట్ సెక్రటరీ ధరావత్ చరణ్, కోశాధికారి లకావత్ మోహన్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.రాజేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు హట్కర్ పార్వతి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కె.కోటేశ్వరరావు, గౌరవసలహాదారు మల్లాది భాస్కర్, ఎం.సురేష్, బి.అనురాధ, భార్గవి తేజ, ఎం.రాజ్‌కుమార్, డి.రమేష్, భూక్యా వెంకటేష్, బి.విజయ, విజయ, సురేష్, బి.అనిల్‌కుమార్, వి.రవికుమార్, ఎం.రవికుమార్, ఎన్.రవికుమార్, టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక ఎన్నికల్లో బిజెపికి ఎమ్మార్పీఎస్ మద్దతు



**వరంగల్ ప్రభాతవార్త మే06:**
కర్ణాటక ఎన్నికల్లో బిజెపికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మద్దతు ఇవ్వడం హర్షించ దగ్గ విషయమని బిజెపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు అన్నారు. శనివారం నగరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై నిరంతరం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ ఆశలు ఆశయాలు ప్రణాళికలు నెరవేరుతున్న తరుణంలో మేధావులు అని చెప్పుకునే కొంతమందికి ఇబ్బందిగానే ఉంటుందని అన్నారు. మాదిగల విషయంలో గత నాలుగు రోజులుగా మాదిగ దండోర కర్ణాటక కమిటి కర్ణాటక రాజ్య కమిటి ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల అంశంపై చర్చించారు. ప్రధానంగా రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ మధ్యనే రాజకీయ పోటీ ఉంటుందని ఈ క్రమంలో మాదిగలు ఎవరికి మద్దతు ఇవ్వాలో చర్చాగోష్టి నిర్వహించగా వందలో తొంభై ఎనిమిది మంది బిజెపిని చూపించారని తెలిపారు. అందుకే బిజెపికి మద్దతు ఇస్తున్నట్లు మాదిగ దండోర కర్ణాటక కమిటి కర్ణాటక రాజ్య కమిటి ప్రకటించిందని అన్నారు. ఇది జీర్ణించుకోలేని కొందరు దళిత మేధావులు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని బిజెపి ఎప్పటికీ ఒకే మాటమీద ఉంటుందని అన్నారు.

# ఎమ్మెల్యే ఆరూరికి కృతజ్ఞతలు తెలిపిన రజక సంఘం నాయకులు

## ఆధర్శ రజక సహకార సంఘం గౌరవ అధ్యక్షులు

**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 06:**
రజకుల శారీరక శ్రమను గుర్తించి వారికి ఆర్థికంగా తోడ్పాటును అందించే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మాడ్రన్ ధోభీగాట్ 66వ డివిజన్‌లో కెటాయించడం మండల డివిజన్ రజకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ రజక సహకార సంఘం గౌరవ అధ్యక్షులు ఎలకరాజు సదానందం మాట్లాడుతూ మాడ్రన్ ధోభీగాట్‌ను మండలానికి కెటాయించి నందుకు ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రజకులు అన్నిరంగాల్లో పరిపోష్టి చెందాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం రజక గౌరవ భవణాలు కమ్యూనిటీ హాల్స్, 250 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాలు కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం సమారు రెండు కోట్ల రూపాయలతో తలపెట్టిన మాడ్రన్ ధోభీగాట్‌ను మండలానికి కెటాయించి వరంగల్ పర్యటనలో బాగంగా రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించి మాట నిలబెట్టుకున్నారని అన్నారు.




# కొత్తలింగాలలో మేడే వారోత్సవాలు



**కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో మేడే వారోత్సవాలను యుసిసిఆర్ఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో శనివారం ఘనంగానిర్వహించారు. జెండాను ఆవిష్కరించారు సంఘం మండల కమిటీ సభ్యులు నరాటి చంద్రమోహన్ ,(ఓపీడీఆర్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండా లింగయ్య మాట్లాడుతూ దేశ ప్రజలు కార్మికులు, ప్రజల సమస్యలపై పోరాడుతూనే ఉన్నారని, వారి పోరాటానికి సరైన మార్గం దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి నిర్మించి నడిపిన తెలంగాణ సాయుధ పోరాట మార్గమే సరయైనదని అన్నారు. దానిని ముందుకు తీసుకెళ్లడం మే డే జెండా యొక్క పోరాట దీక్ష దినంగా పాటించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలెబోయిన ముత్తయ్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (వోపీడీఆర్) జిల్లా సహాయ కార్యదర్శి చిప్పలపల్లి వీరన్న, గ్రామీణ పేదల సంఘం కమిటీ సభ్యులు పోలెబోయిన రవి, పడిగ రమేష్, పోలెబోయిన శ్రీను, పోలెబోయిన బాబు, నరాటి సత్యనారాయణ, అక్తర్ ఉన్నీసాబేగం, సంధ్య, పరమేశ్వరి, నవోదయ కళాకారులచే విప్లవ గేయాలు ఆలపించారు. వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు, యువతి, యువకులు పాల్గొని మే డే జెండాల ఆవిష్కరణను విజయవంతం చేశారు.

# క్రైస్తవ సోదరుల శాంతి ర్యాలీ



**కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:**
కామేపల్లి సీఎస్ఐ పరిశుద్ధ పౌలు దేవాలయం పాస్ట్రేట్ స్థాయిలో సీబీసీ చిన్న పిల్లల ఆధ్యాత్మిక కార్యక్రమాలు రెండు రోజులు పాటు నిర్వహించారు. ప్రతి రోజు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు క్రీస్తు జయించుటకు జన్మించాడు అనే అంశం మీద పాటలు, బైబిల్ కథలు బోధించారు. అందులో భాగంగా శనివారం సండే స్కూల్ పిల్లలు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు ప్రేమను గూర్చి తెలిపారు. పాస్ట్రేట్ ఛైర్మన్ రెవ.వి.ప్రతాప్, పాస్ట్రేట్ కమిటీ సభ్యులు డి.బాలశౌరి, సండే స్కూల్ కన్వీనర్ అంతోటి ఏంజెల్, టీచర్స్, వాలంటీర్స్, యవ్వనస్తులు, సండే స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# వన్ టైం రెగ్యులరైజేషన్ నినాదంతో సమ్మె



**కామేపల్లి, మే 6 ప్రభాతవార్త :**
ఎంపిడివో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తొమ్మిదోవ రోజు శనివారం వర్షంను సైతం లెక్కచేయకుండా సమ్మె నిర్వహించారు. .వన్ నోటిఫికేషన్ వన్ టైం రెగ్యులరైజేషన్ నినాదంతో వర్షంను సైతం లెక్క చేయకుండా నినాదాలు చేశారు. ఇ ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు గుగులోత్ నెహ్రూ, బానోత్ రవికుమార్, పెంద్ర అనిల్‌కుమార్, ధరావత్ చరణ్, లకావత్ మోహన్‌బాబు, ఎల్. రాజేష్, అధ్యక్షురాలు హట్కర్ పార్వతి, కె.కోటేశ్వరరావు, మల్లాది భాస్కర్, ఎం.సురేష్, బి.అనురాధ, భార్గవి తేజ, ఎం. రాజ్‌కుమార్, డి.రమేష్, భూక్యా వెంకటేష్, బి.విజయ, విజయ, సురేష్, బి.అనిల్ కుమార్, వి.రవికుమార్, ఎం.రవికుమార్, ఎన్.రవికుమార్, టి.రమేష్ పాల్గొన్నారు.

# మినీ మహానాడుకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలి

-ములుగు లీలా గార్డెన్‌లో 9న మినీ మహానాడు-టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాక



ములుగు, మే 6, ప్రభాతవార్త : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 9 ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో నిర్వహించే మినీ మహానాడుకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు అజ్మీర రాజు నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో శనివారం టిడిపి అసెంబ్లీ నియోజక వర్గాల ఇంచార్జీలతో కొండపల్లి రాంచందర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రాజు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమంతో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. రాష్ట్రంలో ఉన్న టిడిపి క్యాడర్‌ను ఆయన ఏకం చేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. మినీ మహానాడు కార్యక్రమం విజయవంతానికి ఆయా నియోజకవర్గ ఇంచార్జీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు ఇంచార్జీ ఏర్ల వెంకన్న, మహబూబాబాద్ ఇంచార్జీ భూక్య సునీత మంగీలాల్, నర్సంపేట ఇంచార్జీ అడప నర్సింగ రావు, డోర్నకల్ ఇంచార్జీ దారావత్ వెంకటేశ్ నాయక్, ఇల్లందు ఇంచార్జీ ముద్రగడ వంశీ, పినపాక ఇంచార్జీ మాధవీలత, భద్రాచలం ఇంచార్జీ ఈసం శశిధర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రమేష్, ములుగు జిల్లా టిడిపి మైనార్టీ నాయకులు సలీం, అఖిల్ పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా విజ్ఞానోత్సవం-2023



ఎడ్యుకేషన్ కేయూ, మే6 ప్రభాతవార్త : హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విజ్ఞానోత్సవం-2023 వార్షికోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్, ప్రకృతి కళాకారుడు డాక్టర్ జయరాజ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, మైమ్ కళాకారుడు బలగం సినిమా నటుడు మధుసూదన్, డాక్టర్ హనుమంతు, డాక్టర్ ఏటిబీటీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వీసీ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదవాలని, కష్టపడి చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి అవకాశం ఉంటుందని, చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని అన్నారు. కళాశాలను రెండవ క్యాంపస్‌గా అభివృద్ధి చేయుటకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఈనెల 25, 26,27తేదీలలో కేయూ నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ గుర్తింపుకోసం కమిటీ రానుందని, నాక్ పని అయిపోయిన తరువాత కళాశాలలో సెమినార్ హాల్, ఆడిటోరియం నిర్మాణానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తానని, రానున్న రోజుల్లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఒక విద్యాలయంగా అవతరించే అవకాశం ఉందని, విద్యార్థులు తమ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని చదువుకోవాలని సూచించారు. డాక్టర్ జయరాజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ప్రకృతిని, తల్లిదండ్రులను సమాజాన్ని ప్రేమించాలని ఆయన సూచించారు. నాగపురి రమేష్ మాట్లాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పేరు తెలియని విద్యార్థి ఉండరని ఈ పేరు ఊరు ఈమట్టికి ఉన్న గొప్పతనం మనలో చైతన్యాన్ని తీసుకరావడానికి ఎంతగానో దోహదపడుతుం దన్నారు. మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి తమ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు పోవాలని, ఉత్తమ మైమ్ కలను ఈ సందర్భంగా ప్రదర్శించి ఆయన విద్యార్థులను ఉత్తేజ పరిచారు ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి వార్షిక నివేదికను ప్రవేశపెట్టి కళాశాలలో విద్యార్థులకు విద్య, క్రీడలు, ఎన్ఎస్ఎస్ ఇతర సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు, పరీక్షల నిర్వహణ, అనేక అంశాలపై సదస్సుల నిర్మాణ వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉపకులపతి సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనుమంతు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం:దాస్యం



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: తొమ్మిదేండ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపాడని ప్రభుత్వ చీఫ్, పశ్చిమన శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ కొన్ని పనికి మాలిన రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికల సమయంలో ప్రజల సమస్యలు దేవుళ్ళు గుర్తుకు వస్తారు.. తమ ఉనికి చాటుకోవడానికి కనీసం కార్పొరేటర్‌గా గెలవని నాయకులు సీఎం కేసిఆర్‌పై అనుచిత వాఖ్యలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ బిజెపి అధికారంలో ఉన్నప్పుడు ఎంత అభివృద్ధి చేశారు. 40 ఏండ్ల నుండి గుడిసెలు వేసుకొని, అధికారులు ఎప్పుడు వస్తారో అని బిక్కు బిక్కుమంటూ ఉంటున్న వారికి ఎప్పుడైనా పట్టించుకున్నారా? సీఎం కేసిఆర్ జీవో 58, 59 ద్వారా గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలను ఇచ్చిన మహనీయుడు కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా?. 2009లో కాళోజి కళా కళాక్షేత్రం కోసం 300 గజాల భూమి అడిగితే ఇవ్వని పరిస్థితి. సీఎం కేసిఆర్ 3వేల గజాల భూమిలో భవనాన్ని నిరిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు ఇంత అభివృద్ధి జరుగుతుంటే కండ్లు ఉన్న కబోదులుగా ఉంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వరంగల్‌కు పర్యాటకునిగా వచ్చి వెళ్లడి తప్ప ఒక్క రూపాయి కేటాయించలేదు. చట్టాలపై నమ్మకం ఉంటే విభజన చట్టంలో పొందుపరిచిన కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం, ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీని తీసుకురావాలన్నారు. వరంగల్‌కు ఐటి కంపెనీలు, తరళివస్తున్నాయి. ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ముఖ్యమంత్రి అవుతారన్నారు. బహిరంగ సభకు తరళి వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు రుణవిమోచన కమీషనర్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, కూడా చైర్మన్ సంగంరెడ్డి, సుదర్‌రాజ్‌యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ జనార్ధన్‌గౌడ్, కార్పొరేటర్లు, పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## నిరుద్యోగ నిరసన ర్యాలీ విజయవంతం చేయాలి



అశ్వారావుపేట రూరల్, మే 6 ప్రభాతవార్త: ఈనెల 8న హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ నేతృత్వంలో జరిగే నిరుద్యోగ భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి పిలుపు నిచ్చారు. శనివారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం నిర్వహించే సభలో నిరుద్యోగ సమస్యలపై కార్యక్రమం ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి అమలు చేయడంలో విఫలం అయిందని, ఉద్యోగాల భర్తీలో నిర్లక్ష్యం చేస్తుందని, ప్రశ్నాపత్రాలు లీకేజీలతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఉప్పల రాజశేఖర్, ముష్టిన శిరీష, కొప్పుల శ్రీను, శేఖర్ పాల్గొన్నారు.

## ఐకెపి వివోఎలకు మద్దతుగా నిలిచిన బిజెపి

దమ్మపేట, మే 6 ప్రభాతవార్త: గత 20రోజులుగా పలు డిమాండ్ల సాధనకై వివోఎలు చేస్తున్న సమ్మెకు అశ్వారావుపేట బిజెపి నాయకులు, జిల్లా గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి బానోత్ నందనాయక్ శనివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చినప్పటి నుండి ప్రజలకు గాని, ఉద్యోగులకు కాని ఏ సమస్య వచ్చినా రోడ్డుఎక్కి యుద్ధం చేయాల్సిన పరిస్థితి మనం చూస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో వీరిని భాగం చేస్తున్నారని, ఆన్‌లైన్ పనులు చేపిస్తున్నారని కావున వీరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించకుంటే గద్దె దిగిపోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిపూళ్ళ దుర్గా శ్రీనివాస్, కొలికపోగు ముసలయ్య, చెన్నారావు, వెంకటేశ్వర్‌రావు, ముత్యాలరావు, చందు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టంపై సర్వే నిర్వహించాలి

కాటారం, మే 6, ప్రభాతవార్త: నియోజకవర్గంలో గాలి దుమారం, అకాల వర్షంతో పంటలకు జరిగిన నష్టంపై పూర్తి స్థాయిలో సర్వే చేసి రైతులను ఆదుకోవాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కెసిఆర్‌కు లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. నష్టాన్ని గుర్తించి వెంటనే సర్వే చేపించి నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం అందేవిధంగా చర్యలు చేపట్టాలని సిఎం కేసిఆర్‌ను శ్రీధర్‌బాబు కోరారు. అకాల వర్షాల మూలంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఓవైపు చెబుతున్న కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లర్స్ కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నట్లు దృష్టికి తీసుకువచ్చారు.

# ఈసాలకు నియామక పత్రం అందజేసిన ఎంఎల్‌ఏ

## -రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కారేపల్లి, ప్రభాతవార్త, మే 6

తెలంగాణ రాష్ట్రంలో రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు సింగరేణి మండల రైతుబంధు కన్వీనర్‌గా నియమితులైన ఎర్రబోడుకు చెందిన ఈసాల నాగేశ్వరరావుకు శనివారం ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని ఎంఎల్‌ఏ అందజేసారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రైతులకు సంబందించి ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను అమలుచేస్తూ సన్న మద్యకారు రైతులకు వ్యవసాయ పెట్టుబడిగా ప్రభుత్వం అందజేస్తుందన్నారు ఎకరానికి రూ. 10వేల ఆర్థిక




సాయం అందజేయడంతోపాటు రైతు మృతి చెందితే ఆ కుటుంబానికి రూ. 5లక్షల ఆర్థిక సాయం రైతుబీమా పథకం ద్వారా ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. అదేవిధంగా రైతులకు సబ్సిడిలో విత్తనాలు అందజేస్తుందన్నారు. ఎర్రబోడుకు చెందిన బిఆర్‌ఎస్ నాయకులు దమ్మాలపాటి ప్రసాద్ కుమార్తె వివాహ శుభలేఖను ఎంఎల్‌ఏకు అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెదోబయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, బిఆర్‌ఎస్ పార్టీ మండల లీగల్ సెల్ అధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాసరావు, ఎంపిటిసి శివరాత్రి పార్వతి అచ్చయ్య, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు భూక్యా రంగారావు, ఎర్రబోడు సర్పంచ్ కురసం సత్యనారాయణ, సొసైటీ డైరక్టర మర్సకట్ల రోశయ్య, నాయకులు అడపా పుల్లారావు, గడపర్తి శ్రీనివాస్, దారావత్ బద్దూలాల్, ఈదర కోటేశ్వరరావు, యాలాద్రి, సైదా, ఉపసర్పంచ్ చాందినీ తదితరులు పాల్గొన్నారు.

# పులిగుట్టపై వైభవంగా లక్ష్మీనర్సింహుని కళ్యాణం

వైరా, మే06,ప్రభాతవార్త:

వైరా మండలం గొల్లపూడి గ్రామ పొలిమేర్లలోని పురాతన స్వయంభూ నర్సింహ క్షేత్రం పులిగుట్టపై లక్ష్మీనరినసంహాస్వామి వార్ల కళ్యాణం వైభవంగా జరిగింది. గొల్లపూడి, పాలడుగు, సీతానగరం, రాపల్లి, వైరా, గన్నవరం, ఖానాపురం, రెబ్బవరం, గొల్లెనపాడు, అష్ణగుర్తి, బీరవెల్లి తదితర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ పాలకమండలి చైర్మన్ మడుపల్లి సైదారావు, సభ్యులు రాయల రామకృష్ణ, రామాల వెంకటేశ్వర్లు, వీసం గుణసుందరి, మద్దిరాల నర్సింహారావు, ఆలయ అధికారి ప్రసాద్, గుమస్తా శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పసుపులేటి వినోద, గ్రామ పెద్దలు పసుపులేటి మోహన్‌రావు, మిట్టపల్లి సతీష్, ఎక్కురినత ఉపేందర్, పసుపులేటి శ్రీనివాసరావు, పత్తిపాటి



కృష్ణప్రసాద్, పసుపులేటి ప్రవీణ్, రొంట సురేష్, కల్వల సుదర్శన, రాపాల నర్సింహారావు, కావూరి రామశాస్త్రి, అనంత్, రాపల్లి వాసి, ఏనుగు సుమన్, పాలడుగు పెద్దలు, వేగినాటి ప్రసాద్, సీతానగరం పెద్దలు తాళ్ళూరి కృష్ణయ్యలు పాల్గొన్నారు. ఆలయ స్థానాచార్యులు గట్టు రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో శేషభట్టార్ రఘునాదాచార్యులు కళ్యాణోత్సవం నిర్వహించారు. తబలా కృష్ణ, వెంకయ్యస్వామి, మిట్టపల్లి రాంబాబు, కొత్తపల్లి



వెంకటేశ్వర్లు, జూకుంట్ల శ్రీనివాస్, మిడిదిడ్డి వెంకటేశ్వర్లు, గోవిందరావు, రామిరెడ్డి, నిమ్మగడ్డ సూరిబాబు, బాలేద ఉపేంద్ర, సవళ్ళ ఆదిరెడ్డి, సవళ్ళ నర్సింహా, కారపు నాగేశ్వరరావు, బండారుపల్లి భాస్కరరావు, డాక్టర్ తూమూ శ్రీనివాసరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారి కళ్యాణానికి రాయల రామకృష్ణ, లక్ష్మీ, పొన్నం నర్సింహారావు, భాగ్యలక్ష్మి దంపతులు వస్త్రాలు సమర్పించారు.

# పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి: పువ్వాళ్ళ

వైరా, మే06,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా ఎంపిడివో కార్యాలయం ఎదుట గత 9 రోజులుగా జూనియర్ ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిలను పర్మినెంట్ చేయాలని కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మెకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు, వైరా నియోజకవర్గ పిసిసిసభ్యులు, వైరా నియోజకవర్గ ఇంచార్జి మాలోతు రాందాస్‌నాయక్ తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఉద్యోగ కాలపరిమితి పూర్తయిన తర్వాత కూడా వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేయకపోవడం బాధాకరమన్నారు. వారి ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కారం



చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత గ్రామాల అభివృద్ధి వంటి అంశాల్లో తెలంగాణలోని గ్రామపంచాయతీలకు అవార్డులు వస్తున్నాయని జబ్బలు కొట్టుకుంటున్న ప్రభుత్వం అందులో కీలకపాత్ర వహిస్తున్న ప్రొబేషనరీ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోకపోవడం అన్యాయం అని అన్నారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులైన నర్సరీలు, వైకుంఠదామాలు, డంపింగ్‌యార్డ్‌లు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, క్రీడా ప్రాంగణాలు, కిచెన్ గార్డెన్‌లతో పాటు పల్లె ప్రగతి, హరితహారం, స్వచ్ఛభారత్ కార్యక్రమాల అమలులో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర క్రియాశీలం అని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పొదిలి హరినాథ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దర్జీ చెన్నారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బిసి సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, గొల్లపూడి కృష్ణారావు, ఎస్టీ సెల్ మండల కాంగ్రేస్ అధ్యక్షులు గుగులోతు రాము, స్నానాల లక్ష్మీపురం ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, వేల్పుల భరత్, నడిపి పాల్గొన్నారు.

# రిపోర్టర్ కృష్ణకు ఎమ్మెల్యే పరామర్శ

వైరా, మే06,ప్రభాతవార్త:

రిపోర్టర్ కృష్ణను వైరా ఎమ్మెల్యే రాములునాయక్ పరామర్శించారు. ముసలిమడుగు గ్రామానికి చెందిన రిపోర్టర్ కృష్ణ కొద్దిరోజుల క్రితం కిడ్నీ సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయనను వైరా రాజశేఖర్‌నగర్ నందు ఎమ్మెల్యే రాములునాయక్ శనివారం పరామర్శించి ధైర్యాన్ని అందించారు. కొంత ఆర్థిక సాయం అందించారు. త్వరగా కోల్కొని పత్రికా విలేకరిగా, గ్రామీణ వైద్యునిగా ప్రజలకు తన సేవలను పూర్తిస్థాయిలో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, 9వ వార్డు ఇంచార్జి సూర్యదేవర శ్రీధర్, జిల్లా నాయకులు



పసుపులేటి మోహన్‌రావు, 8వ వార్డు ఇంచార్జి నందిగామ మనోహర్, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, వీరబాబు, కన్నెగంటి వెంకటేశ్వర్లు, గ్రేస్ దీన, బాబురావు, నిఖిల్, మనోజ్ పాల్గొన్నారు.




# సివిల్స్‌కు ఉచిత శిక్షణ : మజీద్‌పాషా

కారేపల్లి, ప్రభాతవార్త, మే 6



జమియా మిలియా సెంట్రల్ యూనివర్శిటి న్యూఢిల్లీ వారు మైనార్టీ, ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు సివిల్ సర్వీసు ప్రవేశపరీక్షకు ఉచిత శిక్షణ ఇస్తున ్నట్లు ఖమ్మం జిల్లా పిఎస్‌ఆర్ యూత్ సబ్యులు షేక్ మజీద్‌పాషా తెలిపారు. కారేపల్లిలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆసక్తి గల అభ్యర్దులు తమ వివరాలను వెబ్‌సైట్‌లో ఈనెల 25లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. యూనివరి ్శటి ఉచితంగా అందిస్తున్న ప్రవేశ పరీక్షను మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9000 255 330 నెంబర్‌లో సంప్రదిస్తే సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారమే కమ్యూనిస్టుల లక్ష్యం



కారేపల్లి, ప్రభాతవార్త, మే 6

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కమ్యూనిస్టులు లక్ష్యంగా పనిచేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి కె నరేంద్ర అన్నారు. సింగరేణి మండలం గుంపెళ్లగూడెంలో శనివారం ఎర్రబెల్లి వీరబాబు 15వ వర్దంతి సభ నిర్వహించారు. ఈ సభలో పార్టీ సినీయర్ నాయకులు యర్రబెల్లి లక్ష్మయ్య, పార్టీ జెండా ఎగురవేయగా వీరబాబు చిత్ర పటానికి కొమ్మొజు రామ్మూర్తి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకై ప్రజలను చైతన్య పరిచి కమ్యూనిస్టులు పోరాటాలు చేసు ్తన్నారన్నారు. పెట్రో డీజిల్ గ్యాస్ ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువులు ధరలు అకాశాన్ని అంటాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాపిని నాగేశ్వరరావు, మాదారం ఉపసర్పంచ్ బాగం వెంకట అప్పారావు, పొట్లకాయల రమేష్, జడలనాగేశ్వరరావు, ఎర్రబెల్లి వెంకటేష్, వీరబాబు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంధం వెదజల్లుతున్న సైడ్ డ్రైయిన్లు



కారేపల్లి, ప్రభాతవార్త, మే 6

మండల కేంద్రమైన కారేపల్లి పంచాయతీలో పలు చోట్ల సైడ్ డ్రైయిన్లలో మురికినీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతోంది. ఎంఆర్‌ఓ ఆఫీసు నుండి బస్టాండ్ సెంటర్‌తోపాటు పలు రహదారి మార్గాల్లో పదిప్రాంతాలలో మురికినీరు పూడికతో నిల్వ ఉండి పోయింది. దీంతో దుర్గంధంతో పాటు విపరీతమైన దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల సైడ్ డ్రైయిన్లు పూడిక తీసిన అనంతరం కొన్ని ప్రాంతాలలో పైపులు బ్లాక్ కావడంతో వాటి పనులు నిర్వహించలేదు. దీంతో ఇటీవల మటి ్ట, చెత్త చెదారం ఖాళీ సీసాలు డ్రైయిన్‌లోకి చేరుకోవడంతో మురికినీరు నిలిచిపోయింది. దీంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న క్రమంలో గ్రామ పంచాయతీ పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ ఆధ్వర్యంలో సైడ్ డ్రైయిన్‌ల పూడిక తీయడంతోపాటు చెత్త చెదారం తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.




## మానవతారాయ్‌పై ఏసిపికి సోషల్ మీడియా టీమ్ ఫిర్యాదు



**సత్తుపల్లి, మే 6, ప్రభాతవార్త:**
సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కనిపించడం లేదని గత రెండు రోజుల క్రితం సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కోటూరి మానవతారాయ్ మరియు మండల కాంగ్రెస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కల్లూరు ఏసీపి కి సోషల్ మీడియా రాష్ట్ర అధికార ప్రతినిది వినుకొండ వెకంటేశ్వరరావు, మరియు పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు పర్వతనేని వేణు,కన్వీనర్ సతీష్, వీరేంద్ర, ఆత్మ డైరెక్టర్ వినుకొండ వెంకట్రామయ్య శనివారం ఫిర్యాదు చేయడం జరిగింది. అను నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సయస్యలు తన సమస్యలుగా పరిష్కరిస్తున్నటువంటి ఎమ్మెల్యే సండ్ర వెకంట వీరయ్య ప్రాథమిక హక్కులు భంగం కలిగించేలా ఎమ్మెల్యే సండ్ర పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజలలో తప్పుడు సందేశాలు పంపిస్తూ రాజకీయంగా ఎమ్మెల్యే సండ్రను ఎదుర్కొనే దమ్ము లేక నీచ రాజకీయాలు చేస్తున్న మానవతా రాయ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీనికి స్పందిస్తూ ఏసీపీ ప్రాథమిక విచారణ చేసి మానవతారాయ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా అధికార ప్రతినిధి వినుకొండ వెంకటేశ్వరరావు, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షుడు పర్వతనేని వేణు, సోషల్ మీడియా కన్వీనర్ తెలగారపు సతీష్, ఆత్మ డైరెక్టర్ వినుకొండ వెంకట్రామయ్య, వేటూ న్యూస్ రిపోర్టర్ వీరేంద్ర, జొన్నలగడ్డ కృష్ణ, భార్గవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీ.పి.ఆర్ పై కార్మికులకు, ఉద్యోగులకు అవగాహన



**సత్తుపల్లి, మే 06, ప్రభాతవార్త:**
సత్తుపల్లి జలగం వెంగళరావు, కిష్టారం కోపెన్ కాస్టులోని కార్మికులకు మరియు అధికారులకు, ..సూపర్ వైజర్లకు మరియు శుసి, జీకెఆర్, మహాలక్ష్మీ ఓబీ అప్‌లోడింగ్ ఎంప్లాయిస్‌కు సీపిఆర్‌పై (కార్డియో ఫ్లమనరీ రిసిటేషన్)నకు సంబంధించిన అంశంపై కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కపాటి వెంకటేశ్వరరావు,డిప్యూటీ మేనేజర్ అనంత రామయ్యలు శనివారం అవగాహన నిర్వహించడం జరిగింది. గుండెకు సంబంధించినటువంటి ఈ వ్యాధి అప్పటికప్పుడు ఆడుతూ పాడుతూ కళ్లముందు తిరిగేవారు కూడా చూస్తుండగానే క్షణాల్లో ప్రాణాలు కోల్పేయే సంఘటనలు చాలా ఉన్నాయి. దీనికి కారణం కార్డియాకర అరెస్ట్ ఈ కార్డియాకన అరెస్ట్ ద్వారా వ్యక్తులు క్షణాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. గుండె పోటుకు గురై ప్రమాదంలో పడిన వారికి అత్యవసర చికిత్స అవసరం. ఆస్పత్రి కి చేర్చివైద్యం అందించేలోగా ఏదైనా ప్రమాదం జరగకుండా ముందుగానే ప్రాథమిక చికిత్స అత్యంత కీలకమైందని, దీన్ని కార్డియో ఫ్లనరీ రిస్టేషన్ చేస్తే హృదయ, కోశ సంబంధిత బాధితులకు సీ.పి.ఆర్ ఆటోమేటెట్ ఎక్స టర్నల్ డిఫిబ్రిలేషన్ చికిత్సలతో బాధితులను ప్రాణాపాయం నుండి కాపాడుకోవ్చని గుండెకు సంబంధించిన వైద్య నిపుఫుణులు తెలియజేస్తున్నారని వెంకటేశ్వరరావు, అనంత రామయ్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ మేనేజర్ శ్రీనివాస్, ఆపరేషన్ మేనేజర్ నర్సింహారావు, రక్షణ అధికారి రాందాస్ ఓవర్ మెన్స్, ఫోర్ మెన్స్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో 5జి సేవలు ప్రారంభం

**సత్తుపల్లి, మే 6, ప్రభాతవార్త:**
సత్తుపల్లి మండల పరిధిలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో శనివారం జియో 5జి సేవలను మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. జియో సంస్థ వారు చైర్మన్ మహేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం చైర్మన్ మాటాడుతూ ప్రజలు ఈ సేవలను సధ్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్. చాంద్‌పాషా, అద్దంకి అనీల్ కుమార్, జియో సంస్థ సిబ్బంది వేణు, సతీష్, రాజ్‌కుమార్,వీరేంద్ర పాల్గొన్నారు.

## కంటి వెలుగుకు విశేష స్పందన



**కల్లూరు, మే 6, ప్రభాతవార్త**
కల్లూరు మండల పరిధిలోని 14 పంచాయితీలలో కంటి వెలుగు కార్యక్రమం జనవరి 19న ప్రారంభం కాగా మే మూడో తేదీన కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నాలుగు నెలల పాటు శిబిరాలు నిర్వహించారు. 17,690 మంది స్త్రీ, పురుషులకు కంటి పరీక్షలు నిర్వహించగా 3,774 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. దగ్గర, దూరం కంటి చూపు అద్దాలు 2025 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయగా 955 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు నవ్యకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమాలను అన్ని గ్రామాలలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్‌లు ప్రారంభించగా స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పాలకవర్గం పాల్గొని సహకరించినట్లు వివరించారు. వైద్యులు శ్రీజన్య, మండేశ్వరరావు, సిబ్బంది నాగేశ్వరరావు, విజయ, పర్యవేక్షకులు రామారావు, జయశ్రీ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ, పంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బందిని ఆయా గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

## వ్యాధి గ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణి



**కల్లూరు, మే 6, ప్రభాతవార్త**
కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు, కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో 50 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు, క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. బలమైన ఆహారం తీసుకోవాలని, రక్షించుకోవాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు, సలహాలు సూచనలు చేశారు. ప్రతి నెలా మొదటి వారం ప్రభుత్వ ఆసుప్రతులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆరు నెలల పాటు న్యూట్రిషన్ కిట్లు, హెటిరో ఫౌండేషన్ పార్థసారథరెడ్డి అందిస్తున్న కిట్లలను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నవ్యకాంత్, రామారావు, జయశ్రీ, సిహెచ్‌ఓ రేవతి, జనన మరణాల నివేదిక డివిజనల్ అధికారి చార్లెస్, చెన్నూరు వైద్యులు తబస్సుమ్, సాకేత్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



**తల్లాడ, మే 6, ప్రభాతవార్త**
మండల పరిధిలోని అన్నారుగూడెం నుండి గోపాలపేట వరకు సుమారు రూ. 60 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శనివారం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోవెల కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షులు దొడ్డా చిన్న శ్రీనివాసరావు, నాయకులు మారెళ్ళ దేవేందర్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మదార్ సాహెబ్, జాని, నాగు పాల్గొన్నారు.



## మాయావతి తమ పార్టీ వైఖరిని స్పష్టపరచాలి



**పెనుబల్లి, మే 6, ప్రభాతవార్త**
ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై బహుజన్ సమాజ్ పార్టీ అధినేత మాయావతి తమ పార్టీ వైఖరిని స్పష్టపరచాలని మహాజన సోషలిస్ట్ పార్టీ, ఎంఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు, కొలికపోగు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం వియం. బంజర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు సమర్థిస్తున్నారని, ఒక బిఎస్పీ పార్టీ తమ వైఖరిని బహిరంగపరచలేదని అన్నారు. మాయావతి హైద్రాబాద్ వస్తున్న సందర్భంలో తమ పార్టీ వైఖరిని తెలంగాణ, ఆంధ్రా ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, జిజ్జారపు పుల్లయ్య, మరకాల శ్రీను, సయ్యద్ బాబు, కొలికపోగు ప్రభుదేవా, రామకృష్ణ, సగ్గుర్తి బాలరాజు, వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరుల సహకార సంఘం ఎన్నిక నోటిఫికేషన్



**కల్లూరు, మే 6, ప్రభాతవార్త**
కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో గొర్రెల కాపరుల సహకార సంఘం ఎన్నిక నోటిఫికేషన్ ఎన్నికల అధికారి అజ్మీర నాగేశ్వరరావు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. మే నెల 9, 10, 11 తేదీలలో నామినేషన్లు స్వీకరణ, 18వ తేది ఎన్నికలు అదే రోజు ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఈ సొసైటీలో 128 మంది సభ్యులకు గాను 9 మందిని డైరెక్టర్లుగా ఎంపిక, ముగ్గురిని పాలకమండలిలోని అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా ఎన్నిక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలకు గాను, నియమ నిబంధనలు అర్హతలు, సభ్యులకు తెలియపరచారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## లంచం అడిగితే సమాచారం అందించండి



**కల్లూరు, మే 6, ప్రభాతవార్త**
అధికారులు లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖకు సమాచారం అందించాలని కోరుతూ కల్లూరు పట్టణంలో శనివారం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, ఎన్ఎస్‌పి కూడలి తదితర ప్రాంతాలలో ఆటో డ్రైవర్లు, కార్ డ్రైవర్లు, పట్టణ ప్రముఖులు, ప్రజలకు అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం అందించే విధానంపై ఆ శాఖ సిబ్బంది రంగారావు కల్లూరులో గోడ ప్రతులు కరపత్రాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద గోడ ప్రతులను గోడలకు అతికించారు. ఎవరైనా అధికారులు లంచం అడిగితే ఖమ్మం ఏసిబి డిఎస్పి 9154388981, 08742 228663 నంబరుకు సంప్రదించాలని కోరారు.

# పేదల ఆత్మగౌరవానికి ప్రతీక డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు

## -పేదోడి సొంత ఇంటి కలను సాకారం చేసిన సిఎం కేసిఆర్- శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి

*నేలకొండపల్లి, మే 6 ప్రభాతవార్త:*
పేదల ఆత్మగౌరవానికి ప్రతీక డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు అని, పేదలు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచన అని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. పేదల పక్షపాతి సిఎం కేసిఆర్ అని ఆయన చెప్పారు. పేదోడికి సొంత ఇంటి కల సాకారం చేసిని సిఎం కేసిఆర్



అని ఆయన ఘనంగా కొనియాడారు. శనివారం నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో పాలేరు శాససభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి విస్తృతంగా పర్యటించారు. మండలంలోని 8 గ్రామాలలో 170 మంది నిరుపేద లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ పట్టాలను ఆయన పంపిణీ చేసారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు పొందిన లబ్దిదారులు అత్యంత ఆనందోత్సవాలు వ్యక్తం చేసారు. మూటాపురం, శంకరగిరితండా, రాజేశ్వరపురం, చెన్నారం, చెరువుమాధారం, కట్టుకాచారం, నాచేపల్లి, సింగారెడ్డిపాలేం గ్రామాలలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ పట్టాలను 170 మంది నిరుపేద లబ్దిదారులకు ఆయన పంపిణీ చేసారు. అలాగే, నేలకొండపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లకు సంభందించి 53 మంది లబ్దిదారులకు ఆయన చెక్కులను అందచేసారు. అలాగే, రాయగూడెం గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. అంతేకాక, రాజారామ్‌పేట గ్రామ సర్పంచ్ కుండా ధనలక్ష్మి, కుండా శ్రీనివాసరావు దంపతుల కుమార్తె నళిని వివాహంను పురస్కరించుకుని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, నేలకొండపలి ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపలి ్ల ఎంపిపి వజ్జా రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి నెల్లూరి లీలాప్రసాదు, పైనంపలి ్ల, నేలకొండపలి ్ల, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపిటిసి మెంబర్‌లు శీలం వెంకటలక్ష్మి, మేళ్ళచెరువు అరుణ, కనమర్లపూడి పుష్పలత, మంగాపురంతండా, నాచేపల్లి, ఆచార్లగూడెం, అనాసాగరం గ్రామాల సర్పంచ్‌లు భూక్య సుధాకర్, మందడి రాజేష్, రేగూరి శ్రావణ్‌కుమార్, పాపినేని కరుణశ్రీ, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, స్థానిక దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్,



కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్
ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, అనగాని నర్సింహారావు నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జునరావు, కోటి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహారావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండా కనకప్రసాదు, మరికంటి రమేష్, బచ్చలకూరి శ్రీనివాసరావు, డేగల నర్సింహారావు, కందరబోయిన భానుప్రసాదు, బాణోత్ శంకర్, పాపినేని వెంకటనారాయణ, పెద్దపాక వెంకటేశ్వర్లు, పిన్నబోయిన కోటేశ్వరరావు, బొలికొండ వెంకటనారాయణ, సామాల కోటేశ్వరరావు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయండి



*నేలకొండపల్లి, మే 6 ప్రభాతవార్త:*
జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్ ప్రభుత్వాని డిమాండ్ చేసారు. గత 9రోజులుగా నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ధీక్షలను చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిభిరంను శనివారం బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్‌తో పాటు బిజేపి జిల్లా నాయకులు కోటి హనుమంతరావు, మండల బిజేపి కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, నాయకులు మన్నె రాధాకృష్ణ, వెంకట్, శంకర్‌లు తమ మద్దతును, సంఘీభావంను తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు భైరం దినేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, రామారావు, ఎస్‌కే.ఇబ్రహీం, వీరబాబు, మహేష్‌రెడ్డి, నాగరాజు, ఏ.ప్రసాద్, వి.గోపిక, కే.నాగేశ్వరరావు, జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## కార్యదర్శులను రెగ్యులర్ చేయండి: నంధ్యాల

*తిరుమలాయపాలెం, మే 6, ప్రభాతవార్త :*
పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తానని చెప్పి 4సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇంతవరకు రెగ్యులర్ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మెలో దిగటంతో తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి సూచనల మేరకు తిరుమలాయపాలెంలో పంచాయితీ కార్యదర్శులు సమ్మెకు షర్మిల వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి సంఘీభావం తెలిపి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తున్నారని జూనియర్ పంచాయితీ కార్యదర్శులను అసెంబ్లీ సాక్షిగా రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారు. ఇంతవరకు రెగ్యులర్ చేయకపోవటంతో వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని వారిని వెంటనే రెగ్యులర్ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త బాలాజీ జగన్నాథరెడ్డి, వాలూరి సత్యనారాయణ,అన్నేపర్తి కృష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్: కొండపల్లి



*తిరుమలాయపాలెం, మే 6, ప్రభాతవార్త :*
రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 9వేల 330మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల జీవితాలతో కేసీఆర్ చెలగాటమాడుతున్నారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి శనివారం ఆరోపించారు. తిరుమలాయపాలెంలో ఆందోళన నిర్వహిస్తున్న జేపీఎస్‌లకు సంఘీభావం ప్రకటించిన అనంతరం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.... జూనియర్ పంచాయితీ కార్యదర్శులతో కేసీఆర్ ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పని ఒత్తిడి తట్టుకోలేక అనేక మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులు రాష్ట్ర వ్యాప్తంగా మరణించారని, వారికి కనీసం ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటించని దుర్మార్గమైనటువంటి ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వాన్ని ధ్వజమెత్తారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని, వారి సర్వీస్‌ను కూడా కౌంట్ చేయాలని, ఇప్పటివరకు చనిపోయిన జూనియర్ పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా అవకాశం కల్పించాలని, వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అద్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నూకల రామ్మోహన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్, మండల నాయకులు గుండా గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.







## కార్యదర్శుల సమ్మెకు సర్పంచ్‌ల సంఘం సంఘీభావం



*నేలకొండపల్లి, మే 6 ప్రభాతవార్త:*
జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు నేలకొండపలి ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె ధీక్షలు శనివారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరాయి. ఈ నిరవధిక సమ్మె ధీక్షలకు జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపలి ్ల మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, కార్యదరి ్శ భూక్య సుధాకర్, కోశాధికారి మందడి రాజేష్ , బోదులబండ సర్పంచ్ అనగాని అనిత, అజయ్‌తండా సర్పంచ్ బానోత్ పార్వతి, అనాసాగరం సర్పంచ్ పాపినేని కరుణశ్రీ, సుర్దేపల్లి గ్రామ సర్పంచ్ తోళ్ళ వెంకటేశ్వర్లు తమ మద్దతును, సంఘీభావంను తెలిపారు. జేపిఎస్‌లను క్రమబద్దీకరించాలని, ఓపిఎస్‌లను జేపిఎస్‌లుగా మార్చి క్రమబద్దీకరణ చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేసారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరసన సమ్మె ధీక్షలను కొనసాగిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు భైరం దినేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, రామారావు, ఎస్‌కే.ఇబ్రహీం, వీరబాబు, మహేష్‌రెడ్డి, నాగరాజు, ఏ.ప్రసాద్, కే.నాగేశ్వరరావు, వి.గోపిక, జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యుత్ భద్రత వారోత్సవాలను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, మే 6 ప్రభాతవార్త:*
ఈ నెల 7వ తేదీన కూసుమంచి రైతు వేదిక నందు జరుగనున్న విద్యుత్ భద్రత వారోత్సవాలను జయప్రదం చేయాలని నేలకొండపలి ్ల మండల విద్యుత్ ఏఈ కే.రామారావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లిలోని విద్యుత్ ఏఈ కార్యాలయం నందు విద్యుత్ భద్రత వారోత్సవాల వాల్‌పోస్టర్లను స్దానిక విద్యుత్ ఏఈ కే.రామారావుతో పాటు విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్‌ఎల్‌ఐ రవి, ఎల్‌ఐలు నూక నాగేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, ఎల్‌ఎం శ్రీనివాసరెడ్డి, జేఎల్‌ఎంలు టి.సురేష్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సుధాకర్, సిబ్బంది బాణాల రామకృష్ణ పాల్గొన్నారు.

## ఎర్రవరం వాసికి డాక్టరేట్

*కోదాడ రూరల్, మే 6 ప్రభాతవార్త*
మండల పరిధిలోని ఎర్రవరం గ్రామానికి చెందిన షేక్ హసన్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో తమిళనాడులో అలగప్ప విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి టాప్‌టెన్ ర్యాంకు సాధించారు. నాలుగు సంవత్సరాల పాటు ఎఫెక్టు ఆఫ్ ఏరోబిక్ సర్క్యూ ట్రైనింగ్ అండ్ సస్పెన్షన్ ట్రైనింగ్ సెలెక్టెడ్ పర్ఫార్మెన్స్ పారామీటర్ ఆఫ్ సీనియర్ అథ్లెటిక్స్ టాపిక్ మీద నాలుగు సంవత్సరాలు పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. పిహెచ్‌డి సాధించేందుకు సహకరించిన కుటుంబ సభ్యులు, మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి





**త్వరితగతిన లబ్దిదారులకు ఇళ్లు అందజేసేలా చర్యలు తీసుకోవాలి**

**అధికారులకు జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ ఆదేశాలు**

ఖమ్మం,మే 06, ప్రభాతవార్త: డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంచి, త్వరితగతిన లబ్దిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్లిపురం,వైఎస్సార్ నగర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. అల్లిపురంలో 8 బ్లాక్‌లలో 192 గృహాలను జి ప్లస్ 2 పద్దతిలో నిర్మాణాలకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. 168 గృహాల పనులను ప్రారంభించగా, ప్లాస్టింగ్ దశకు చేరుకున్నట్లు తెలిపారు బ్లాక్‌ల వారిగా పనులు పూర్తి చేసి వెంట వెంటనే అందజేయా లన్నారు. వైఎస్ఆర్‌నగర్‌లో 4 బ్లాక్‌లలో జి ప్లస్ 2 పద్దతిలో 96 గృహాలు నిర్మాణంలో ఉన్నట్లు తెలిఇట్టిపారు. ఇట్టి గృహాలలో ప్లాస్టింగ్, మిగులు పనులను చేపట్టాల్సి ఉందని తెలిపారు. పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు త్వరగా పూర్తయితే బిల్లులు వెంటనే వస్తాయన్నారు. వర్కర్లను పెంచాలని, పనులలో రోజువరి పురోగతి ఉండాలని అధికారులకు రోజు పనులు జరిగేవిధంగా పర్యవేక్షించాల న్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ సందర్భంగ ఆర్‌డిఓ శిరీష, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, డిఇ చంద్ర శేఖర్, డబుల్ బెడ్ రూమ్ డిఇటి. కృష్ణారెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ అధికారులు తదితరులున్నారు.

# వ్యవసాయ రంగంలో సిసి యాక్స్ సేవలు అభినందనీయం

**-వరిసాగు చేసే రైతులందరికీ**

**-ఏడబ్ల్యుడి పథకాన్ని**

**వర్తింపజేయాలి**

**-ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



పినపాక ప్రభాతవార్త: వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మకంగా వస్తున్న అధునాతన పద్దతులను రైతులు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్న సిసి ఎక్స సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని జానంపేట రైతు వేదికలో సిసి ఎక్స్ జిల్లా మేనేజర్ జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అధ్యక్షతన సిసి ఎక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేక్ హోల్డర్స్ రైతు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. వరి సాగులో అధికంగా సాగునీరు ఉంచడం వల్ల మిథైల్ విషవాయువు ఉత్పత్తి అయ్యి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సీసీ ఎక్స్ సంస్థ వరి సాగులో తడి పొడి పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. వరి సాగు చేసే రైతులు తడి పొడి విధానం అవలంబించడం వలన మిథైల్ విషవాయులు ఉత్పత్తి తగ్గించటంతో పాటు భూగర్భ జలాలను పొదుపు చేయడం, విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, భూసారాన్ని పరిరక్షించడం వంటి ఎన్నో ప్రయోజనాలు చేగుతాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న పినపాక, కరకగూడెం మండలాలతోపాటు జిల్లాలోని మిగిలిన మండలాల్లో సైతం ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సిసియక్స్ జిల్లా మేనేజర్ నాసిరెడ్డి సాంబ శివరెడ్డి, సిసి ఎక్స్ ఉన్న అన్నత అధికారులకు ఎమ్మెల్యే రేగా సూచించారు. రైతులకి సంస్థ ప్రతినిధులకు మధ్య అనుసంధానం ఉండేలా ఆదర్శ రైతులను నియమించాలని ఆయన సూచించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో తొలిసారిగా సిసి ఎక్స ఏడబ్ల్యూడి ప్రాజెక్టును తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం సిసి ఎక్స్ డైరెక్టర్, హెడ్ హృషికేశ్ మహదేవ్ మాట్లాడుతూ.. రైతులు ఆర్థికంగా సాంకేతికంగా అభివృద్ధి చెందెందుకు తమ సిసి ఎక్స్ సంస్థ నడుం బిగించిందన్నారు. అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కార్తీకరావు మాట్లాడుతూ.. తడి పొడి పద్దతిలో రెండు పంటలు వరి పండించే రైతులకు ఎకరానికి రూ.800 చొప్పున ప్రోత్సాహక ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా తడిపొడి పద్దతిలో వరి సాగు వలన కలిగే ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పినపాక నియోజకవర్గం ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సంస్థ ఉద్యోగులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గుమ్మడి గాంధీ, జడ్పిటిసి సుభద్ర వాసు, పోతన ఎద్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్, సిసి ఎక్స డైరెక్టర్ గద్దం వెంకట్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ ప్రశాంత్, వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ దేవేందర్, మణుగూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు తాతారావు, ఏఈఓ కేశవ్, పినపాక వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పినపాక రైతు సమన్వయ సమితి పినపాక మండల కో ఆర్డినేటర్ దొడ్డ శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు రవివర్మ, సహకార సంఘం డైరెక్టర్ పొనుగోటి కామేశ్వరరావు, కొండేరు రాము, వికాస్ అగ్రి ఫౌండేషన్ వైస్ చైర్మన్ పచ్చి పులుసు నరేష్, సిసి ఎక్స్ క్లస్టర్ కో ఆర్డినేటర్ పసుపులేటి కార్తీక్, ఫీల్డ్ కో ఆర్డినేటర్లు పొనుగోటి సాయి, తేజ, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.



## సీఎంపీఎఫ్, సీపీఆర్ఎంఎస్, కార్పొరేట్ శాలరీ అకౌంట్‌పై సమీక్ష

**- వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించిన జీఎం పర్సనల్ బసవయ్య**



కొత్తగూడెం, మే 6 - ప్రభాతవార్త: సీఎంపీఎఫ్, సీపీఆర్ఎంఎస్, కార్పొరేట్ శాలరీ అకౌంట్‌పై అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో జీఎం పర్సనల్ (వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ) కే.బసవయ్య సమీక్ష నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో అన్ని ఏరియాల పర్సనల్ విభాగం ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించి పలు సూచనలు చేశారు. సీఎంపీఎఫ్ వివరాల డిజిటలైజేషన్ కోసం కంపెనీ వ్యాప్తంగా ఉన్న 42 వేల కార్మికుల డిపెండెంట్, నామినేషన్, ఆధార్, పాన్, సెల్ నంబర్ లాంటి వివరాలు సేకరించి ఎస్‌ఏపీలో పొందుపర్చాలని, రివైజ్డు నామినేషన్ పత్రాలను సీఎంపీఎఫ్ అధికారుల నుంచి ఆమోదం పొందే విధంగా అందరు కార్మికుల నుంచి నామినేషన్లు సేకరించాలని అన్నారు. సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ పథకంలో సభ్యత్వం పొందిన 10వ వేజ్‌బోర్డు విశ్రాంత కార్మికుల వివరాలు సింగరేణి వెబ్ పోర్టల్‌లో పొందుపర్చి నిర్ణీత సమయంలో సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ దరఖాస్తులను పథకం గైడ్‌లైన్స్ ప్రకారం పూర్తి చేయాలని, దీనికి సంబంధించిన సీపీఆర్ఎంఎస్ వెబ్ అప్లికేషన్ ఫేస్ 8 ఏరానపటు చేయాలని, మైన్, డిపార్ట్‌మెంట్లలో వారి కంట్రిబ్యూషన్ వివరాలుసరిగా పరిశీలించి ధృవీకరించుకున్న తరువాత వారి వివరాలు నమోదు చేయాలని అన్నారు. సింగరేణిలో పనిచేసే కార్మికులు, అధికారులందరూ తమ బ్యాంకు అకౌంట్లను కార్పోరేట్ శాలరీ ప్యాకేజీ అకౌంట్‌గా వెంటనే మార్చుకోవాలని తద్వారా రూ.40 నుంచి రూ.62 లక్షల ప్రమాదబీమా స్కీం ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. ఈ స్కీం కోసం ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని, సింగరేణి సంస్థ తమ వద్ద పనిచేసే కార్మికులకు, అధికారులకు నెలవారి జీతాలను ఎస్‌బీఐ, యూనియన్ బానయంకులలో అందిస్తోందని, ఎస్‌బీఐ ఈ పథకం ప్రకారం రూ.40 నుంచి రూ.50 లక్షల వరకు, యూనియన్ బ్యాంకు వారు రూ.40 లక్షల నుంచి రూ.62 లక్షల వరకు ప్రమాద బీమా ఇవ్వనుందన్నారు. ఈ సమావేశంలో డీజీఎం పర్సనల్‌లు కే.శ్రీనివాసరావు, జీవీ కిరణ్‌కుమార్, పీఎం ముకుంద సత్యనారాయణ, సీనియర్ పీవోలు శివకుమార్, సుశీల్‌కుమార్, పీవీ సత్యనారాయణ, ఏవో రామారావులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ యూనిట్ వెల్ఫేర్ ఆస్పత్రిని ప్రారంభించిన ఎస్పీ వినీత్



కొత్తగూడెం క్రైం, మే 6 - ప్రభాతవార్త: జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో పోలీస్ యూనిట్ వెల్ఫేర్ ఆస్పత్రిని ఎస్పీ వినీత్ ప్రారంభించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని యూనిట్ ఆస్పత్రిని ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. నిరంతరం విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడు ముందుంటామని అన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా ఈ ఆస్పత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. పూర్తిస్థాయి సౌకర్యాలతో అతి త్వరలోనే మంచి ఆస్పత్రిని అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయిమనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ కుమారస్వామి, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, డీఎంహెచ్ఓ శిరీష, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, యూనిట్ ఆస్పత్రి వైద్యులు హరీష్ పాల్గొన్నారు.